జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 50 | హైదరాబాద్, డిసెంబరు 15 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# హస్తినలో గులాబీ జెండా రెపరెపలు..

## ఢిల్లీలో బీఆర్ఎస్ ఆఫీసును ప్రారంభించిన సీఎం కేసీఆర్

## రాజశ్యామల యాగం పూర్ణాహుతికి హాజరైన కేసీఆర్



న్యూఢిల్లీ : దేశ రాజకీయాల్లో అపూర్వఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలో గుణాత్మక మార్పు కోసం నడుంకట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు.. బుధవారం ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ జెండాను కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారం భించి, కేసీఆర్ ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు జాతీయ, రాష్ట్ర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, జేడీఎస్ అధినేత, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి, తమిళనాడుకు చెందిన విడుతలై చిరుతైగల్ కచ్చి పార్టీ ఎంపీ చిదంబరం, పలు రాష్ట్రాల రైతు సంఘం నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కంటే ముందు.. రాజశ్యామల యాగం పూర్ణాహుతికి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి పేరును ఇటీవలే భారత రాష్ట్ర సమితిగా మార్చిన విషయం తెలిసిందే.

**రాజశ్యామల యాగం పూర్ణాహుతికి హాజరైన ముఖ్యమంత్రి కేసీఆర్**

ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం ఆవరణలో రాజశ్యామల యాగం చివరి దశకు చేరుకుంది. రాజశ్యామల యాగం పూర్ణాహుతికి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్‌యాదవ్, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి, తమిళనాడుకు చెందిన విడుతలై చిరుతైగల్ కచ్చి పార్టీ ఎంపీ చిదంబరం, పలు రాష్ట్రాల రైతు సంఘం నాయకులు, ఎమ్మెల్సీ కవితతో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. యాగం ముగిసిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయాన్ని మధ్యాహ్నం 12:37 నుంచి 12:47 గంటల మధ్య సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. ఆ తర్వాత పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం కేసీఆర్ తన గదిలో ఆశీనులవుతారు. ఈ సందర్భంగా పార్టీలో పలువురు జాతీయ నాయకులు చేరే అవకాశం ఉంది.

# ఎఫ్ఆర్వో హత్య కేసులో.. తెలంగాణ సర్కార్ కు సుప్రీంకోర్టు నోటీసులు



హైదరాబాద్: ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్‌రావు హత్య కేసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎఫ్ఆర్వో హత్య కేసులో తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఘటనపై నివేదిక ఇవ్వాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని ధర్మాసనం ఆదేశించింది.

# హైదరాబాద్‌లో బాష్ స్మార్ట్ క్యాంపస్‌ను ప్రారంభించిన కేటీఆర్




హైదరాబాద్: బాష్ కంపెనీ స్మార్ట్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఇవాళ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మౌళిక సదుపాయాల కల్పనలో హైదరాబాద్ నగరం వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ అన్నారు. నగర అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని, దానికి తగిన వేగంతోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. హైదరాబాద్ నగరంలో గత ఏడాదిన్నరలో లక్షన్నర ఉద్యోగాలు సృష్టించినట్లు మంత్రి తెలిపారు. హయ్యెస్ట్ గ్రోత్ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించినట్లు మంత్రి తెలిపారు. ఐటీ ఎగుమతులు రాష్ట్రం నుంచి భారీగా పెరిగినట్లు మంత్రి చెప్పారు. ఇండియాలో మూడవ వంతు ఉద్యోగాలు హైదరాబాద్‌లో క్రియేట్ అయినట్లు తెలిపారు. బాష్ అతిపెద్ద కంపెనీ అని, న్యూ ఏజ్ మొబైల్స్, కార్లలోనూ సాఫ్ట్‌వేర్ పెరుగుతోందన్నారు. ఆటోమోటివ్ రంగంలో బాష్ మరింత రాటుదేలుతుందని ఆశిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. మొబిలిటీ వ్యాలీని సృష్టించేందుకు తెలంగాణ సర్కార్ కృషి చేస్తోందన్నారు. క్వాల్‌కామ్ లాంటి సెమీ కండెక్టర్ కంపెనీలు హైదరాబాద్‌లో దూసుకువెళున్నాయన్నారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈను ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇండియాలో ఆ ఈవెంట్‌ను నిర్వహిస్తున్న తొలి నగరం హైదరాబాద్ అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఈవీవీ సమ్మిట్‌ను నిర్వహించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ‘నేరస్థులకు అంత ధైర్యం ఎలా వచ్చింది?’

## బాలికపై యాసిడ్ దాడి ఘటనపై కేజ్రీవాల్ స్పందన



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో బాలికపై జరిగిన యాసిడ్ దాడిపై సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ‘నేరస్థులకు అంత ధైర్యం ఎలా వచ్చింది?’ అని ప్రశ్నించారు. ఢిల్లీలోని ప్రతి ఆడబిడ్డ భద్రత తమకు ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. ‘దీనిని అస్సలు సహించలేం. నేరస్థులకు అంత ధైర్యం ఎలా వచ్చింది? ఢిల్లీలోని ప్రతి ఆడబిడ్డ భద్రత మాకు ముఖ్యం’ అని హిందీలో ట్వీట్ చేశారు. బాలికపై యాసిడ్ దాడికి సంబంధించిన న్యూస్ వీడియో క్లిప్‌ను కూడా షేర్ చేశారు.కాగా, బుధవారం ఉదయం నైరుతీ ఢిల్లీలోని ద్వారకా మెట్రో స్టేషన్ వద్ద సోదరితో కలిసి ఉన్న 12వ తరగతి చదువుతున్న బాలిక ముఖంపై బైక్‌పై వచ్చిన ఇద్దరు యాసిడ్ పోశారు. బాధిత బాలికను సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు.

# ఈ ‘సన్’ రైజింగ్ చాలా స్పెషల్ గురూ..!

## దక్షణాది రాజకీయాల్లో ఆ నేతల తనయుల మార్క్..




‘మా అబ్బాయిని మంత్రిని చేద్దామనుకుంటున్నా.. దయచేసి అనుమతించండి’ అంటూ సీఎం స్టాలిన్ పెట్టుకున్న దరఖాస్తును ఓకే చేసింది చెన్నయ్ రాజ్‌భవన్. ప్రమాణ స్వీకారం.. పట్టాభిషేకానికి ముహూర్తం ఉదయం 9 గంటలు.. దీపిరి తమిళనాడు రాజ్‌భవన్ దర్బార్ హాల్ వేదిక కానుంది. బంధుప్రీతిని.. వారసత్వాన్ని ఎగదోస్తున్నారు.. ఇదేమైనా రాజరికం అనుకున్నారా అంటూ అపోజిషన్ పార్టీలు రంకెలేస్తుంటే.. రూలింగ్ డీఎంకే క్యాడర్ మాత్రం నవ శకానికి వెల్‌కమ్ చెబుతోంది. మొత్తానికి సన్ రైజింగ్ ఇన్ డీఎంకే.. అనేది హాట్‌టాపిక్ ఇన్ తమిళనాడు. అలాగని ఉదయానిధి స్టాలిన్‌కి పాలిటిక్స్ కొత్తేమీ కాదు. సినిమాల్లో హీరోగా చేస్తూనే రీసెంట్ ఎలక్షన్స్‌లో చురుగ్గా క్యాంపెయిన్ చేసి.. ప్రిన్స్ ఆఫ్ డీఎంకే అనిపించుకున్నారు. నెక్ట్స్ జెనరేషన్ పొలిటీషియన్‌గా ఆల్రెడీ ఎస్టాబ్లిష్ అయ్యారు. ఇప్పుడు నాన్న క్యాబినెట్‌లో కుర్చీ వేసుకుని కూర్చోబోతున్నారు. ఇంతకీ స్టాలిన్ మంత్రాంగంలో ఉదయానిధికి దక్కబోయే పోర్ట్‌ఫోలియో ఏంటి? ఏ శాఖ అయితే చిన్నరాజా వారికి సూపర్‌గా సూటవ్వుద్ది?

కొడుకు ఉదయానిధికివ్వాల్సిన మంత్రిత్వ శాఖ మీద నాన్న స్టాలిన్ ఏం ఆలోచించారు.. ఆయన మనసులో ఏముంది అనేది ఇప్పటికైతే ఒక మెగా సస్పెన్స్. ఉదయానిధి ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే. చెపాక్ నియోజకవర్గంలో గెలిచి అసెంబ్లీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇప్పటికే.. అధ్యక్షా అంటూ ఉపన్యాసాలు కూడా దంచిపారేశారు. మంత్రిగా ఏ శాఖనిచ్చినా చెలాయించుకొస్తారనే కాన్ఫిడెన్స్ కూడా బిల్డ్ ఐపోయింది. ఐతేగియితే ఐటీ మంత్రే అవుతారనేది డీఎంకే వర్గాలు చేస్తున్న ఒకానొక గెస్ వర్క్.

**దక్షిణాదిలో..**

ఇదే గనుక జరిగితే సౌత్ ఇండియాలో ఉదయానిధికి ఒక బిగ్ ఛాలెంజ్ వెయిటింగ్‌లో ఉంది. ఇద్దరు యంగ్ టర్క్స్‌తో పోటీకి సిద్ధం కాక తప్పదు స్టాలిన్ తనయుడికి. ఎందుకంటే.. తండ్రులు అధికారంలో ఉండగానే రాజకీయ వారసత్వం తీసుకున్న యువనేతలుగా నారా లోకేష్, కల్వకుంట్ల తారక్.. ఇద్దరూ ఇప్పటికే దక్షిణాది రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పుడు ఉదయానిధీ అంతే. నాన్న చెప్పుల్లో కాళ్లు పెట్టి.. క్యాబినెట్‌లో ప్లేస్‌మెంట్ తీసుకున్నారు.

మంత్రి కేటీఆర్.. నారా లోకేష్.. ఇక్కడే మరో గమ్మత్తయిన పోలి కుంది. 2014-19 చంద్రబాబు గవర్నమెంట్‌లో ఐటీ మంత్రిగా చేశారు తనయుడు నారా లోకేష్. ఐటీ కంపెనీల్ని ఏపీకి రప్పించడానికి దేశదేశాలు పర్యటించారు. తన హయాంలో ఏపీలో ఏకంగా ఎనిమిది ఐ.టి కంపెనీలకు రిబ్బన్ కటింగ్ చేశారు లోకేష్. ఇక తెలంగాణాలో బీఆర్ఎస్ యువరాజు కేటీఆర్ ఐటీ శకమైతే ఇప్పటికీ కంటిన్యూ ఔతూనే ఉంది. హైదరాబాద్‌లో ఐటీ హబ్ నిర్మాణంతో మొదలుపెడితే.. ఐటీ మంత్రిగా కేటీఆర్ జర్నీ అండర్‌లైన్ చేసుకోదగ్గదే. హైటెక్ నగరం హైదరాబాద్‌ని ఐటీ రంగంలో మేటిగా తీర్చి దిద్దుతున్నారు. వీటన్నిటికీ మించి.. ఐటీ మినిస్టర్‌గా గ్లోబల్ ఎకనమిక్ సమిట్‌ని హోస్ట్ చేసి.. స్కిల్ మాంగే మోర్ అనిపించుకున్నారు. ఇవాంకా ట్రంప్‌తో కేటీఆర్ మాటామంతీ అప్పట్లో ఒక సెన్సేషన్.

మాస్టర్ కీ TV

అసెంబ్లీ నియోజకవర్గాల

తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా

“పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

## బైకు అదుపు తప్పి కింద పడడం తో ఇద్దరికీ గాయాలు



శంకరపట్నం డిసెంబర్ 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రం లోని రాజీవ్ రహదారిపై స్కూటీ మరియు బైక్ ఢీకొన్న సంఘటనలో బైకుపై ప్రయాణిస్తున్న నస్పూర్ కాలనీకి చెందినటువంటి మద్దెర్ల సతీష్ (45) మాటేటి కృష్ణంరాజులకు గాయలయ్యాయి, స్తానికులు108 కి సమాచారము అందిచడంతో 108 సిబ్బంది ఈఎంటి సురేష్ , పైలెట్ కాజా ఖలీల్ ఉల్లాలు క్షతగాత్రులను అంబులెన్స్ లో వారికి ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్కూటీ పై వెలుతున్న మహిళకు ఎలాంటి గాయాలు కాలేదు.

## బైకు అధుపు తప్పి కింద పడడంతో ఇద్దరికీ గాయాలు




శంకరపట్నం డిసెంబర్ 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రం లోని రాజీవ్ రహదారిపై స్కూటీ మరియు బైక్ ఢీకొన్న సంఘటనలో బైకుపై ప్రయాణిస్తున్న నస్పూర్ కాలనీకి చెందినటువంటి మద్దెర్ల సతీష్ (45) మాటేటి కృష్ణంరాజులకు గాయలయ్యాయి, స్తానికులు108 కి సమాచారము అందిచడంతో 108 సిబ్బంది ఈఎంటి సురేష్ , పైలెట్ కాజా ఖలీల్ ఉల్లాలు క్షతగాత్రులను అంబులెన్స్ లో వారికి ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్కూటీ పై వెలుతున్న మహిళకు ఎలాంటి గాయాలు కాలేదు.

## ఎర్రజెండాతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు



మధిర డిసెంబర్ 14 (ప్రజా పాలన ప్రతినిధి) ఎర్రజెండాతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా సమితి పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం మధిర తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ (బిఆర్ఎస్) ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఎనిమిదేళ్లు అవుతున్న నేటికీ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవటం టిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ పాలనే కారణమని దుయ్యబట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్లస్థలాలు, పోడు భూముల పట్టాలు, రేషన్ కార్డులు,వెంటనే మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో కనీసం సొంత ఇళ్ళు లేని వారు సుమారు 20 లక్షలమందికి పైగా ఉన్నారన్నారు. అనేక మంది ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు.వచ్చే ఆర కొర ఆదాయంతో అద్దె ఇళ్ళలో నివశిస్తూ అనేక మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు, ఇళ్ళస్థలాలు వెంటనే కేటాయించాలన్నారు .అనంతరం తహసిల్దార్ కు తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వుట్ల కొండలరావు సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ, పంగ శేషగిరిరావు, పెరుమళ్ళపల్లి ప్రకాష్ రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, తలారి రమేష్, శిలువేరు శ్రీనివాసరావు, చెరుకూరు వెంకటేశ్వరరావు,మంగళగిరి రామాంజనేయులు,వుట్ల కామేశ్వరరావు,వుట్ల రామకృష్ణ పాల్గొన్నారు.

## కెసిఆర్ ను కలిసిన హరీష్



మధిర డిసెంబర్ 14 (ప్రజా పాలన ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని బుధవారం ఢిల్లీలో మధిర టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి తాళ్లూరి హరీష్ బాబు కలిశారు. ఢిల్లీలో బుధవారం జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా లోక్ సభాపక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన లంచి సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను మధిర బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు కలిశారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై పకడ్బంధీగా చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 14, ప్రజాపాలన :జిల్లాలో సింగరేణి ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారులు పకడ్బంధీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమితో కలిసి మందమర్రి, బెల్లంపల్లి, నస్పూర్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమీషనర్లు, సింగరేణి అధికారులతో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్వహణ కొరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం జరిగిందని, ప్రతి ఇంటికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయడం కొరకు రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయడంతో పాటు ప్రతి రోజు ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పురపాలక సంఘాల పరిధిలో చేపట్టే నూతన ప్రాజెక్టులకు సంబంధిత సమాచారాన్ని మున్సిపాలిటీలకు అందించాలని తెలిపారు. మున్సిపాలిటీలకు బకాయి ఉన్న పన్నులపై సంస్థ ప్రతినిధులు దృష్టి సారించాలని తెలిపారు. సింగరేణి ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణపై పురపాలక సంఘం అధికారులు, సింగరేణి సంస్థ ప్రతినిధులు సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నాణ్యమైన గుణాత్మక విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయం**

నాణ్యమైన గుణాత్మక విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు పని చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమితో కలిసి కేంద్రీయ విద్యాలయం అధికారులు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల సహకారం ఉండాలని తెలిపారు. విద్యార్థులు విధ్యాభ్యాసన ప్రక్రియలో విద్యాబోధన, హొమ్వర్కో పాటు ఇతరత్రా అంశాలను విద్యార్థులు నేర్చుకొనే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, 10వ తరగతి విద్యాబోధనలో సిలబస్ పూర్తి చేయడంతో పాటు రివిజన్ చేయడం ద్వారా విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. రెగ్యులర్ ఉ ఉపాధ్యాయులతో పాటు తాత్కాలిక పద్ధతిన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్యాబోధన చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ సుభాషిణి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీరాజ్ ఈ. ఈ. జాదవ్ ప్రకాష్, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతిని వేలాది మందితో నిర్వహించాలి: రేగుంట కేశవరావు మాదిగ



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 14 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులతో బుధవారం దుర్గం తిరుపతి, రేగుంట కేశవ్ రావు, ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాదిగ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాయి, చత్రపతి శివాజీ మహారాజ్, అంతా జి జగన్నాడే మహారాజ్, కాన్షిరాం లాంటి మహనీయుల ఉమ్మడి జయంతి ఉత్సవాలు కుల మతాల అతీతంగా కలిసికట్టుగా నిర్వహించు పోవాలని అన్నారు.ఏ కుల సంఘం నాయకుని జయంతి వర్ధంతిలు ఆ కుల సంఘ నాయకులు నిర్వహించుకోవడం చాలా బాధాకరమని, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన కుల రహిత సమాజాన్ని నిర్మించడంలో మహనీయుల ఆశయాలు సాధించడంలో చాలా వెనుకబడి ఉన్నామని అన్నారు. ఏప్రిల్ నెలలో మహనీయుల ఉమ్మడి జయంతిల మహాసభ కు వేలాది మందితో నిర్వహిస్తామని, అందులో భాగంగా ఈనెల 23న కాగజ్నగర్ లోని లుంబిని దీక్ష భూమి ప్రాంగాణంలో డివిజన్ స్థాయి ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రైస్తవ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆగదు నగర్ లో జరిగే సమావేశాన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఉషన్న, మాది సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ బీసీ సంఘంమంగాజి,ఫ్లీజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, మహొల్కర్ అశోక్, జాడి బాబురావు, ఆనంద్ రావు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో వెంకటేష్, రానా పుట్టినరోజు సందర్భంగా బియ్యం వితరణ



బూర్గంపాడు ( ప్రజా పాలన.) సినీ నటులు విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా మొరంపల్లి బంజర్ విక్టరీ వెంకటేష్, రానా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొరంపల్లి బంజర్ గ్రామంలోని బొజ్జ ఆదినారాయణ కుటుంబానికి 50 కేజీలు, సూరం రమణ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో విక్టరీ వెంకటేష్ రానా ఫ్యాన్స్ సత్యనారాయణ, సాగర్, వెంకటేష్, లాలయ్య, సుధీర్, హరీష్, సాగర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేప చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 14ప్రజాపాలన ప్రతినిధి: మానసికంగా కృంగిపోయి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎంపీ గూడా పరిధిలో చోటుచేసుకుంది. రమేష్ చౌదరి తండ్రి రామ్ చౌదరి అనే వ్యక్తి, వయస్సు 34 సంవత్సరాలు ఎంపీ గూడలో ఇబ్రహీంపట్నం కిరాణాదుకాణం నడుపుతున్నారు. మానసికంగా కృంగిపోయి బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో వేప చెట్టుకు ఉరివేసుకుని సాహెబ్గూడ పరిధిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇబ్రహీంపట్నం నుంచి కిరాణా వస్తువులు తీసుకురావాలని చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు ఇలా ఉరివేసుకొని మరణించాడని తెలుసుకొన్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ అన్నం.. మాకొద్దు !

పెద్దేముల్, డిసెంబరు14: మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉడికీ.. ఉడకని అన్నం...నీళ్లచారుతో భోజనం వడ్డిస్తున్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో441 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో సుమారు 300 నుంచి 330 మంది వరకు నిత్యం భోజనం చేస్తుంటారు. అయితే మంగళవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేశాక సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్తతకు గురైనట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన కొందరు పిల్లల తల్లితండ్రులు బుధవారం పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులను, వంట ఏజన్సీ నిర్వాహకులను నిలదీశారు. అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎంపీడీవో లక్ష్మప్ప, సర్పంచ్ రేగొండి శ్రవణ్‌కుమార్, ఎంపీఈవో సుష్మ, ఏపీవో లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. వాంతులు చేసుకున్న విద్యార్థులతో మాట్లాడారు. మంగళవారం రోజు అన్నం తిన్న కొద్దిసేపటికి వాంతులు చేసుకున్నామని విద్యార్థులు తెలిపారు. ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని, రోజూ నీళ్లలాగ పప్పుచారు మాత్రమే వడ్డిస్తుండడంతో తినలేకపోతున్నామని తెలిపారు. అన్నం ఉప్మాలాగ మెత్తగా అవుతుందని, ఒక్కోసారి పలుకు పలుకుగా ఉంటుండడంతో తినలేకపోతున్నామని అధికారులకు సూచించారు. ఈభోజనం మాకొద్దంటున్నారు.

మంచి భోజనం పెట్టండి

పిల్లలకు మంచి భోజనం పెట్టాలని ఎంపీడీవో లక్ష్మప్ప వంట ఏజన్సీ నిర్వాహకులకు సూచించారు. భోజనం తయారు చేసే సమయంలో ఒకరు భోజనం తయారు విధానాన్ని పరిశీలిస్తుండాలని ప్రధానోపాధ్యాయులు రాములుకు చెప్పారు. భోజనం నాణ్యతగా తయారు చేయకుంటే వంట ఏజన్సీని మార్చివేయాలని సూచించారు. పిల్లలు అనారోగ్యాలకు గురైతే ఉపాధ్యాయులదే బాధ్యతని హెచ్చరించారు. చిన్న పిల్లల విషయంలో కాస్త జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## కవితకు తెలంగాణ జాగృతే రక్షా!

హైదరాబాద్, డిసెంబర్ 14, :కల్వకుంట్ల కవిత. ఎంపీ కావచ్చును, ఎమ్మెల్సీ కావచ్చును, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కావచ్చును, రాజకీయంగా ఆమె ఏమైనా కావచ్చును, ఏమీ కాకపోనూ వచ్చును.కానీ, ఆమె ముఖ్యమంత్రి, కల్వకుట్ల చంద్రశేఖర రావు కుమార్తె. రాష్ట్ర మంత్రి, తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుట్ల తారకరామా రావు సోదరి. కల్వకుట్ల కుటుంబ సభ్యురాలు. నిజానికి ఆమె రాజకీయానికి పునాది, ఆమె కుటుంబం. కేసీఆర్ లేనిదే తెలంగాణ వచ్చేదో లేదో కానీ, కేసీఆర్ లేకుంటే కవిత రాజకీయ జీవితం ఇలా అయితే ఉండేది కాదు.కల్వకుట్ల బ్రాండ్ నేమ్ , కేసేఆర్ కుమార్తె అనే ట్యాగ్లైన్ తోనే ఆమె రాజకీయంగా ఎదిగొచ్చారు. నిజానికి, కేసీఆర్ అనే మూడక్షరాలు లేకున్నా తెలంగాణ వచ్చేదేమో కానీ, కవిత, కేటీఆర్ సహా కల్వకుట్ల కుటుంబ సభ్యులు ఎవరు ఈరోజున్న స్థితిలో అయితే ఉండేవారు,కాదు. అలాగే, ఈరోజు కవిత సహా కల్వకుంట్ల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు చికాకులు కూడా ఉండేవి కాదేమో, ఇది ఏవరైనా అంగీకరించి తీరవలసిన నిజం.సరే అది వేరే విషయం.అయితే, తెలంగాణ రాజకీయాల్లో ఫస్ట్ ఫ్యామిలీగా, రాజకీయంగా తిరుగులేని కుటుంబంగా నిలిచిన, కల్వకుంట్ల కుటుంబం, ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవితను దూరం పెట్టిందా? ఆ మచ్చ ఇటు పార్టీకి, అటు కుటుంబానికి అంటకుండా ఉండేందుకు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసుకు సంబంధించి నంతవరకు కల్వకుంట్ల కవితతో పార్టీ పరంగా లేదా కుటుంబ పరంగా ప్రత్యక్ష సంబంధాలు లేకుండా, జాగ్రత్త వహిస్తున్నారా. అందుకే, తెలంగాణ జాగృతి నుంచి నైతిక మద్దతు పొందేందుకే ఆమె ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో సీబీఐ ఎదుట హాజరైన మరుసటి రోజే, తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారా ? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిజానికి ఇంత కాలంగా ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కల్వకుంట్ల కవిత పేరు, ప్రముఖంగా వినిపిస్తున్నా, కేసీఆర్, కేటీఆర్ సహా కల్వకుట్ల కుటుంబ సభ్యులు ఎవరూ పెద్దగా స్పందించలేదు.అయితే ఈ కేసు విచారణ చేస్తున్న, సీబీఐ ఆమెకు సీఆర్పీసీ 160 నోటీసు ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ తో ఆమె మూడు నాలుగు పర్యాయాలు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి, ఇతర పార్టీ నేతలతో పాటుగా, న్యాయవాదులతోనూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కవిత పాత్ర గురించి, ఆ కేసులోంచి ఆమె బయటపడే మార్గాల గురించి చర్చించినట్లు వార్తలొచ్చాయి.కవితకు నోటీసు వచ్చిన వెంటనే, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులూ పోటీలు పడి మరీ, కవితకు మద్దతుగా ప్రెస్ మీట్లు పెట్టారు. కేంద్రాన్ని, మోడీని, సిబిఐ, ఈడీలను విమర్శించారు. బీఆర్ఎస్ భయానికి మోడీ, కేసీఆర్ ను కట్టిడి చేసేందుకు కవితను టార్గెట్ చేశారని విమర్శించారు.అలాగే,ఆదివారం ఆరుగంటలకు పైగా ఆమెను, విచారించే వరకు కూడా కల్వకుంట్ల కుటుంబం కాకున్నా పార్టీ నాయకులు, మంత్రులు,ఎమ్మెల్యేలు ఆమెకు అండగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఇరికించిందని వాదించారు. అయితే, విచారణ పూర్తయి, ఆమె ప్రగతి భవన్ కు వెళ్లి వచ్చిన తర్వాత సీన్ మారిపోయింది. అంతలోనే సీబీఐ కవితకు 91 సీఆర్పీసీ నోటీసు ఇచ్చి ఆమె ఇచ్చిన వాంగ్మూలానికి సంబదించిన ఆధారాలను ఇవ్వాలని కోరింది.అంతే తెరాస నాయకులు మెల్లగా మెల్లగా మౌనంలోకి వెళ్లి పోయారు. ముఖ్యమంత్రి, కేసేఆర్ సతీ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ఇక ఆపైన కల్వకుంట్ల కుటుంబం, తెరాస/ భారాస నాయకులు అవసరానికి మించి మాట్లాడడం లేదు.ఈ పరిణామాలను గమనిస్తే, వ్యూహాత్మకంగానే కావచ్చును కల్వకుంట్ల కవితను, కల్వకుంట్ల ఫ్యామిలీ పార్టీ తెరాస / భారాస, కల్వకుంట్ల కుటుంబం తాత్కాలికంగా అయినా దూరం పెట్టిందనే మాట పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. అందుకే ఆమె తనను తాను రక్షించుకునేందుకు తెలంగాణ జాగృతిని తెర మీదకు తెచ్చారని అంటున్నారు. అందుకే ఆమె, తెలంగాణ జాగృతి విస్తృత స్తాయి సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ తరహా ఉద్యమాన్ని దేశమంతా విస్తరిస్తామని ప్రకటించారు. ఒక్క పిలుపు ఇస్తే ప్రతీ రాష్ట్రంలో తెలంగాణ జాగృతి శాఖ సిద్ధమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీపై పోరాటం విషయంలో వెనక్కి తగ్గేదే లేదన్నారు. సానుభూతికోసమో సెంటిమెంట్ పండించేందుకో తెలియదు కానీ తెలంగాణ ఆడబిడ్డల కళ్లలో నుంచి వచ్చేది నీళ్లు కాదు నిప్పులని, అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడితే వాళ్లపైకి సీబీఐ వస్తోంది, దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని, తనపై జరుగతున్న దాడులు కూడా అదే కోవకు చెందుతాయని నమ్మ పలికారు. అయినా దాడులకు తాను భయపడనని ప్రకటించారు.

## పొదెం వీరయ్యకి ఘన స్వాగతం పలికిన మనుగూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



(ప్రజా పాలన ప్రతినిధి ) :డీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి మొదటి సారి పినపాక నియోజకవర్గం లో అడుగు పెట్టిన సందర్బంగా మన్యం వీరుడు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కి శాలువా కప్పి ఘన స్వాగతం పలికిన పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం, మండల కాంగ్రెస్ శ్రేణులు..ఈ సందర్బంగా పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం పొదెం వీరయ్య చే కాంగ్రెస్ పార్టీ జండా ఎగరేసి కొబ్బరికాయ కొట్టించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పొదెం వీరయ్య కి మరోసారి డీసీసీ పదవి రావడం పై ఆనందం వ్యక్తం చేశారు.

## రెండు వేల ఐదువందల నోట్లను రద్దు చేయాలి: విబిఏ జిల్లా అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్



జన్నారం, డిసెంబర్ 14, ప్రజాపాలన: భారత దేశంలో నరేంద్రమోడి ప్రభుత్వం ఐదు వందలు వెయ్యి నోట్లు రద్దు చేసి బ్లాక్ మని సులువుగా దాసుకోవడానికి రెండు వేల నోటు, ఐదు వందల నోటు తీసుకొచ్చిరన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా, జన్నారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రస్తుతం తెచ్చిన చలమనిల్లో ఉన్న రెండు వేల నోటు కనబడకుండ పోయిందన్నారు. దాసుకోవడం కొరకు డబ్బున్న వాళ్ళ దగ్గరకు పోయిందని, ఈజీగా దాసుకోవడానికి కాబట్టి కావాలని ఈ రెండు వేల నోటు బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినట్లు ఉంది. కాబట్టి దేశంలో నోట్లు మార్పిడి చేసుకోవడానికి ఒక పదిహేను రోజుల నుండి మూడు నెలల టైం ఇచ్చి, రెండు వేల నోటు, ఐదు వందల నోటును రద్దు చేయడానికి సమయం ఇవ్వాలని ఆయన కోరారు. ఇంత పెద్ద నోటుతో ప్రజలకు ఏమి ఉపయోగం లేదని, కాబట్టి వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు



బోనకల్ డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ కు బుధవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, కో కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆశావర్కర్లు కరోనకాలంలో కీలక పాత్ర పోషించారని, అటువంటి వారికి కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అప్పాచారి, ఆశా కార్యకర్తలు పి విజయలక్ష్మి, వంగల దుర్గా పాల్గొన్నారు.

## బీసీలకు చట్టసభలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి



జన్నారం, డిసెంబర్ 14, ప్రజాపాలన: బీసీలకు చట్టసభలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘం ఉధ్యామ పోరాట సమితి మంచిర్యాల జిల్లా కో- కన్వీనర్ దండవేణి చంద్రమౌళి అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని మాట్లాడుతూ పార్లమెంటులో బీసీల రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర అన్ని పార్టీల అధ్యక్షులకు మెమొరడం ఇవ్వాలని, వినతి పత్రం ఇచ్చిన అనంతరం పార్టీల అధ్యక్షులు పోరాటం చేసి, బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ, వాడి ద్వారా బీసీలకు ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జన గణనలో బీసీ కులాల వారిగా జన గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీని సమావేశపరిచి తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని బీసీ నాయకులు తీర్మానించేసిన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి చట్టసభలో రిజర్వేషన్ల కోసం నడుం బిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘం కో కన్వీనర్ కోడూరు చంద్రయ్య, కొంతం శంకరయ్య, కాసెట్టి లక్ష్మణ్, సాంబారి అంజయ్య, చేట్టిపెల్లి గంగయ్య, మామిడి విజయ్, సిరవేణి పెద్దిరాజం, శ్రీరాముల గంగాధర్, వేయికండ్ల రవి, కాడార్ల నర్సయ్య శ్రీపాద రమేష్, ఆడెపు లక్ష్మీనారాయణ, ముదెల్ల శంకర్, దండవేణి శ్రీధర్, నాగుల రాజన్న, బుర్ర గడ్డ జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి: ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



వికారాబాద్ బ్యూరో 14 డిసెంబర్ ప్రజాపాలన : ఓటర్ నమోదు దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ నమోదు, సవరణలకు సంబంధించిన ఫారం 6, 7, 8 ఆన్లైన్ డేటా ఎంట్రీ, ఓటర్ జాబితా రూపకల్పన పై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారిగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26 లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని, అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన సూచించారు. ఉపాధి దృష్ట్యా కొంత మంది వలస వెళ్లిన వారు పట్టణాలలో జీవిస్తున్నప్పటికి గ్రామాల్లో కూడా వారికి ఓటు హక్కు ఉంటుందని, రెండు ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలు పరిశీలించి, అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈ.ఆర్.ఒ లు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. ఓటరు నమోదు సమయంలో ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు వివిధ ప్రత్యేక వర్గాల వారందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులందరికి ఓటు హక్కు కల్పించి, పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. జిల్లాలలో 100 సంవత్సరాలు నిండిన ఓటర్ల వివరాలను కూడా ధృవీకరించాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా పకడ్బందీగా రూపోందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ లను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు 40 వేలు వితరణ ..



వైరా(ఏన్కూర్), డిసెంబర్ 14 (ప్రజా పాలన న్యూస్): ఏన్కూర్ మండలంలోని తూతకలింగన్నపేట గుడ్ న్యూస్ మిషనరీ ఉన్నత పాఠశాలలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు కుమారుడు, పూర్వ విద్యార్థి శెట్టిపల్లి నరేష్ కళావేదిక మరమ్మతులకు బుధవారం రూ. 40 వేలు వితరణగా అందించారు. నరేష్ కుమారుడు రిషిక్ ,కుమార్తె శాన్విక ల పేరుతో కళావేదిక ఆధునీకరణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రిటో దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తగట్టు మత్స్య గిరేంద్ర స్వామిని దర్శించుకున్న బీజేపీ జిల్లా ఇంచార్జి ప్రభాకర్



శంకరపట్నం డిసెంబర్ 14 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కొత్తగట్టు లోని శ్రీ మత్స్య గిరేంద్ర స్వామి దేవాలయాన్ని మంగళవారము సందర్శించి ప్రత్యేక పూజ నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు పొందిన కరీంనగర్ జిల్లా బీజేపీ ఇంచార్జ్, ఎక్స్ ఎమ్మెల్యే ప్రభాకర్, ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీజేపీ నియోజక వర్గ ఇంఛార్జి గడ్డం నాగరాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, ఎంపిటిసి ఏనుగుల అనీల్, జిల్లా నాయకులూ దండు కోమురాన్న బీజేపీ మండల ఉపాధ్యక్షులు సుధగొని శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి తధితరులు పాల్గోన్నారు.

## సునీల్ ఆఫీస్ పై దాడులకి వ్యతిరేకంగా కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం..



పాలేరు డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి: నేలకొండపల్లి మండల కేంద్రంలో పాలేరు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఆధ్వర్యంలో కేసీఆర్. దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది గత రాత్రి మంగళవారం హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ సలహాదారు సునీల్ , ఆఫీసు నందు ముందుగా ఎటువంటి సమాచారం లేకుండా ఆకస్మిక దాడులు జరిపి పార్టీ కార్యాలయంలో కంప్యూటర్ మరియు ఫర్నిచర్ ను ధ్వంసం చేసి ఆఫీసును సీజ్ చేసినందుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు..నాయకులు టిఆర్ఎస్ కి తెలంగాణ పోలీస్ వ్యవస్థ అధికార పార్టీ టిఆర్ఎస్ నాయకులకు తొత్తులగా పనిచేస్తు కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆఫీసులపై దాడులను ఖండిస్తున్నాం ఇలాంటి ఘటనలు మళ్లీ చోటుచేసుకున్నచో కెసిఆర్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుంది కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, బోయిన వేణు, భూక్య చిన్న నాయక్, మామిడి వెంకన్న, గుడిబోయిన వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం





బోనకల్ డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం డిటిసిపిఓ ఎస్ వి ప్రసాద్ తో కలిసి లేఅవుట్లు, భవనాల అనుమతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఈజీఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిటిసిపిఓ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ కార్యకలాపాలపై సూచనలు తెలియజేశారు. అదేవిధంగా సీడ్ డిబ్లింగ్, అంకురార్పత్తి, సంచుల మార్పిడిపై మండల గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మోటమర్రి పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, ఎంపీ ఓ సుబ్రహ్మణ్య శాస్త్రి, ఏ పీ ఓ బసపోజు కృష్ణకుమారి,మండలంలోని అన్ని గ్రామపంచాయితిల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత అవకాశాన్ని స్వదినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్ చహత్ బాజ్పాయి



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 14 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలో ఐక్యూ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులు విద్యార్థులకు అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ చహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం ఆమె శిక్షణ శిబిరాన్ని సందర్శించారు.విద్యార్థులతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఐక్యూ మైండ్స్ సంస్థ పనిచేస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యూ మైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ఉత్తర తెలంగాణలో యువతకు, విద్యార్థులకు ఐక్యూ మైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులకు యువతకు ఉపాధి శిక్షణ మరింత మెరుగుపరిచాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఆమెకు సంస్థ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ మైండ్స్ సీఈవో మొహమ్మద్,, యాసీన్ ,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలి: రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్14 (ప్రజాపాలన,ప్రతినిధి) : నూతన ఓటరు నమోదు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్లిప్త సవరణ కార్యక్రమం 2023 లో భాగంగా జనవరి, తొలి జాబితా రూపొందించే కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నమోదు కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, అదే విధంగా ఓటరు జాబితాలో తొలగింపుల కొరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసి వివరాలు నిర్ధారణ చేసుకున్న తర్వాత జాబితా నుండి తొలగింపుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన జాబితా తయారు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా ఇతర వివరాల మార్పు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను గడువు లోగా క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి వివరాల తొలగింపునకు చర్యలు చేపట్టడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల ఓట్ల నమోదుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.పరిధిలోని ఇంటింటికి వెళ్లి వివరాలు పరిశీలించి నమోదు చేసేలా చర్యలు చేపడుతున్నామని, పి.వి.టి.జి. ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, రెవెన్యూ అధికారి రాజేశ్వర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 15, డిసెంబరు 2022

## బీజేపీకి బ్రేకులు ఖాయం..

బీఆర్ఎస్ ఏం చేస్తుంది? టీఆర్ఎస్‌ను అభిమానించే వారు, వ్యతిరేకించే వారు అందరినోట వినిపిస్తున్న ప్రశ్న ఇది. ఏదైతేనేం బీఆర్ఎస్ ఒక చర్చను, ఒక ప్రశ్నను లేవనెత్తింది. టీఆర్ఎస్ ఉమ్మడి రాష్ట్రంలో ఏం చేసిందో, బీఆర్ఎస్ దేశంలో అదే చేయబోతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ప్రజాప్రతినిధుల సంఖ్య స్వల్పం. ఐనా భావజాల వ్యాప్తి ద్వారా ఏ విధంగా లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించిందో అదే విధంగా బీఆర్ఎస్ విజయం సాధించనుంది. బీఆర్ఎస్.. తన ఆవిర్భావానికి ముందే బీజేపీని చావు దెబ్బ తీసింది. ఎన్‌డీటీవీ ఢిల్లీలో నిర్వహించిన ఓ సదస్సులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పాల్గొన్నారు. 'ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తున్నది అని ఆరోపిస్తున్నారు. ఆధారం ఏమిటి?' అని యాంకర్ ప్రశ్నిస్తే, నేను ఇంత కాలం ఈ విషయం చెబితే మీరు ఆధారాలు ఏవి అన్నారు. తెలంగాణలో స్టింగ్ ఆపరేషన్‌లో పట్టుకున్నారు కదా? అని కేజ్రీవాల్ చెప్పారు. జాతీయ స్థాయిలో ఈ అంశం బీజేపీకి పెద్ద మచ్చగా మారింది. ప్రజాస్వామ్యంలో ఓట్లు, సీట్లే లెక్క అని అంతా అనేదే. కానీ టీఆర్ఎస్ ఒకే ఒక సీటు నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ఎలా విజయం సాధించిందో, అలానే దేశంలో మెజారిటీ సీట్లు సాధించే అవకాశం లేకపోలేదు. అయితే ఇప్పటికే మెజారిటీ ఉన్న వారు ఏం తప్పు చేస్తున్నారు? దేశానికి మంచి జరగాలి అంటే ఏం చేయాలి? అని విస్తృతంగా దేశంలో చర్చ జరిగేట్టు చేయడంలో బీఆర్ఎస్ విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. ఏ వ్యూహంతో ఉమ్మడి రాష్ట్రంలో టీఆర్ఎస్‌ను నడిపించారో, అదే వ్యూహంతో బీఆర్ఎస్‌ను దేశంలో నడిపిస్తారు. 2001లో టీఆర్ఎస్ ఆవిర్భవించినప్పుడు ఇవే ప్రశ్నలు. కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. కేసీఆర్ రాజీనామా చేశాక, అప్పుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు సిద్దిపేట స్థానిక నాయకులను ఎన్టీఆర్ భవన్‌కు పిలిపించి 'ఇకపై మీ నియోజక వర్గం శాసనసభ్యుడిని నేనే, మీ సమస్యలు నేనే పరిష్కరిస్తా' అని చెప్పి పంపారు. బాబు అప్పటి అంచనా కేసీఆర్ సిద్దిపేట నుంచి గెలువరు అని. కానీ, కేసీఆర్ సిద్దిపేట నుంచి ఘన విజయం సాధించిన తరువాత కూడా టీఆర్ఎస్ ఉనికిని గుర్తించడానికి బాబు ఇష్టపడలేదు. ఆరు నెలలకు మించి ఆ పార్టీ ఉండదు అని పలువురు జోస్యాలు చెప్పారు. పార్టీ పెట్టగానే ఘన విజయాలు ఏమీ లభించలేదు. కేసీఆర్‌కు కూడా ఆ అంచనా ఉంటుంది. టీఆర్ఎస్ ఆవిర్భావం తరువాత మూడు నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు వచ్చాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీల్లో కలిపి టీఆర్ఎస్‌కు వంద స్థానాలు వచ్చాయి. మొత్తంలో ఇవి పది శాతం కూడా కాదు. ఐతే ఇంతింతై వటుడింతై అన్నట్టు టీఆర్ఎస్ ఉమ్మడి రాష్ట్రం లో పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు రాజకీయాలను తన చుట్టూ తిప్పుకొంటున్నది. ఎజెండా ను తానే డిసైడ్ చేసింది. చేస్తున్నది. టీఆర్ఎస్ ఆవిర్భవించిన కొత్తలో మీడియా చిన్నచూపే చూసేది. మీ పార్టీ ఓట్లు, సీట్లు ఎన్ని? ఏం చేస్తారు? అని ఓ ఇంటర్వ్యూలో కేసీఆర్‌ను మీడియా ప్రశ్నించినప్పుడు, 'మేం ఇప్పటికిప్పుడే మెజారిటీ సీట్లు సాధిస్తామని, తెలంగాణ ఇప్పుడే వచ్చేస్తుందని చెప్పడం లేదు. పోరాటం ఎంత కాలమైనా సాగించేందుకు సిద్ధపడి వచ్చామన్నారు. అదే జరిగింది. తొలుత నవ్వుకున్న వాళ్ళు, చిన్న చూపు చూసిన వారు అంద రూ తెలంగాణ వాదం వినిపించక తప్పలేదు. సమైక్యవాదులైన బాబు, వైఎస్సార్, జగన్ అందరూ తెలంగాణకు అనుకూల ప్రకటనలు చేయక తప్పని పరిస్థితులు కల్పించారు కేసీఆర్. ఇప్పుడు బీఆర్ఎస్‌లోనూ అదే వ్యూహం. లక్ష్యం, ప్రత్యర్థి వేరు కావచ్చు కానీ అప్పుడు తెలంగాణ సాధన అయితే ఇప్పుడు తెలంగాణలో సాధ్యమైన అభివృద్ధి దేశంలో ఎందుకు సాధ్యం కాదు అనే ప్రశ్నతో బీఆర్ఎస్ దేశంలో తన వాణిని వినిపించబోతున్నది. బీజేపీ బలం మతం. మతాన్ని ఉపయోగించుకొని బీజేపీ ప్రయోజనం పొందుతున్నది. మతం విషయం లో బీజేపీ ఎంత బలంగా ఉంటుందో ఆర్థికాంశాల్లో అది అంత బలహీనంగా ఉంటుంది. అందుకే మతంపై చర్చ జరిగినట్టుగా ఆర్థిక అంశాలపై చర్చకు బీజేపీ ఇష్టపడదు. చర్చను మతం నుంచి ఆర్థిక అంశాలపైకి, దేశంలో పేదరికం, సమస్యలు, పెరుగుతున్న నిరుద్యోగం పైకి మళ్లించడంలోనే బీఆర్ఎస్ విజయం దాగి ఉంటుంది. బీజేపీ బలం మతమైతే బీఆర్ఎస్ బలం తెలంగాణ రాష్ట్రంలో అందించిన పాలన, అమలు చేసిన పథకాలు. ఆమ్‌ఆద్మీపార్టీ సినిమా గ్లామర్‌తో పుట్టలేదు. సుపరిపాలన ఉద్యమం నుంచి పుట్టింది. ఢిల్లీలో ఆ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పథకాల వల్లనే పంజాబ్‌లోనూ ఆప్ విజయం సాధించింది. గుజరాత్‌లో ఉనికి చాటుకున్నది . ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో విజయం సాధించింది. లిక్కర్ స్కామ్ అంటూ కేంద్ర పాలకులు నాటకాలు ఆడినా ఆప్ విజయాన్ని ఆపలేక పోయారు. ఆప్ కులం, మతం, గ్లామర్‌తో కాకుండా.. తాము అమలు చేసిన పథకాల వల్లనే విజయం సాధించింది. ఢిల్లీలో ఉచితంగా విద్య, వైద్యం వంటివి ఆప్ విజయవంతంగా అందించగలిగినప్పుడు పంజాబ్‌లో అవే పథకాలు ఎందుకు అందించలేరు అనే ఆలోచనతో పంజాబ్ ప్రజలు ఆప్‌కు పట్టం కట్టారు. బీఆర్ ఎస్‌కు కూడా ఉచిత విద్యుత్, రైతు బంధు, సాగునీరు, దళితబంధు వంటి పథకాలు కలిసి రానున్నాయి. నిజానికి బీఆర్ఎస్.. తన ఆవిర్భావానికి ముందే బీజేపీని చావు దెబ్బ తీసింది. ఎన్‌డీటీవీ ఢిల్లీలో నిర్వహించిన ఓ సదస్సులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పాల్గొన్నారు. 'అధికార ఆప్ పార్టీ శాసన సభ్యులను బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తున్నది అని ఆరోపిస్తున్నారు, మీ ఆరోపణలకు ఆధారం ఏమిటి?' అని ప్రశ్నిస్తే , నేను ఇంత కాలం ఈ విషయం చెబితే మీరు ఆధారాలు ఏవి అన్నారు. తెలంగాణలో ఇలానే శాసన సభ్యులతో బేరం ఆడుతుంటే స్టింగ్ ఆపరేషన్‌లో పట్టుకున్నారు కదా? అని కేజ్రీవాల్ చెప్పగానే యాంకర్ 'ఔను మేం మా ఛానల్‌లో కూడా అదంతా చూపించాం, కేసీఆర్ విలేకరుల సమావేశం కూడా లైవ్‌లో చూపించాం' అని బదులిచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఒకరు కూడా ఓ కేసులో శాసన సభ్యుల కొనుగోలు ఆడియో, వీడియోల అంశాన్ని ప్రస్తావించారు. తెలుగు మీడియాకు మింగుడు పడలేదు కానీ జాతీయ స్థాయిలో ఈ అంశం బీజేపీకి పెద్ద మచ్చగా మారింది. శాసన సభ్యుల కొనుగోళ్ల రాజకీయాలకు బ్రేకు పడింది. అడిగేవారు ఎవరూ లేనప్పుడు మోదీకి ఎదురు లేదు. బీఆర్ఎస్ ద్వారా బీజేపీ దూకుడుకు బ్రేకులు ఖాయం. సీట్లు, ఓట్లు కాదు దేశంలో అభివృద్ధిపై చర్చకు బీఆర్ఎస్ దోహదం చేస్తున్నది. కేంద్రం అడ్డంకులు కల్పిస్తున్నా తెలంగాణ సాధించిన ప్రగతే బీఆర్ఎస్‌కు దేశ వ్యాప్త ప్రచారం కల్పిస్తున్నది. తెలంగాణ ఆవిర్భావానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అంటే రైతుల ఆత్మహత్యలు, పేదరికం, విద్యుత్ కోత లు, కరువు. కానీ నేడు దేశంలోనే అత్యధికంగా వరి పండించింది. 24 గంటలు విద్యుత్‌తో పాటు దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది. దేశ రాజకీయాలు చర్చించాల్సింది మతం గురించి కాదు పేదరికాన్ని పారద్రోలడం గురించి, ప్రపంచంతో పోటీ పడడం గురించి అని దేశంలో ఒక చర్చ జరిగేందుకు బీఆర్ఎస్ బయలు దేరింది. ఏం జరుగనున్నదో కాలమే చెబుతుంది.

# గుజరాతీల విజయ రహస్యం



గతమూడు దశాబ్దాలుగా గుజరాత్ లో ప్రతీ సార్వత్రక, శాసనసభా ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయానికి ప్రవాస గుజరాతీలు అందించిన తోడ్పాటు అవిస్మరణీయమైనది. ఒక్క గుజరాత్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా కమలం వికాసంలో ప్రవాసులు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇటీవల గుజరాత్, హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో క్షణం తీరిక లేకుండా పాల్గొంటూనే ప్రవాస గుజరాతీలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బిజెపికి సహాయ సహకారాలను అందిస్తున్న ప్రవాసులను అమిత్ షా అభినందించారు. అమెరికాలోని ప్రతీ నలుగురు భారతీయులలో ఒకరు గుజరాతీ కాగా, గల్ఫ్ దేశాలలో విజయవంతంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిలో అత్యధికులు గుజరాతీలే. ప్రస్తుతం దేశంలోకెల్లా అగ్రగామి వ్యాపారవేత్తగా వెలుగొందుతున్న గౌతమ్ అదానీ సైతం గల్ఫ్ నుంచే తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. అసలు దేశంలోని మిగిలిన ప్రాంతాల కంటే గుజరాతే మొదటి నుంచీ వలసలకు పెట్టింది పేరు. అరేబియా సముద్ర తీరాన ఉండడంతో ఓడలెక్కి విదేశాలకు వెళ్ళడం అక్కడి నుండే మొదలయింది. ఒక గుజరాతీ నిలదొక్కుకోవడానికి యావత్ గుజరాతీ సమాజం ముందుకు వస్తుంది. ఇంగ్లాండ్ లో న్యాయవిద్యనభ్యసించినా ఒక న్యాయవాదిగా విఫలమై చివరకు స్థానికంగా చదివిన మరో న్యాయవాది వద్ద గుమాస్తాగిరి చేసిన మోహన్ దాస్ కరంచంద్ అనే ఒక అనామక యువకుడిని ఆఫ్రికా ప్రవాసం, అక్కడి గుజరాతీ సమాజం మహాత్ముడిగా చేసింది. అదే విధంగా, తన అన్న ప్రోద్బలంతో అరబ్బు దేశమైన యమన్ కు వెళ్ళిన ధీరూభాయి అంబానీకి అక్కడి ప్రవాస గుజరాతీలు సహకరించిన కారణంగానే రిలయన్స్ కంపెనీ ఆవిర్భవించి, ప్రస్తుత స్థాయికి చేరింది. అమెరికా గడ్డపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వాగత సత్కారాల సభ ఒక చరిత్రాత్మక ఘటనగా చెప్పవచ్చు. ఇలా ప్రవాస నేపథ్యం ఉన్న గుజరాతీలు తమ స్వంత గడ్డ గురించి పట్టించుకోవడం సహజం. బిజెపికి విరాళాలు ఇవ్వడం తమ కనీస కర్తవ్యమని ప్రవాస గుజరాతీలు భావిస్తారు. బిజెపి విస్తృతంగా ప్రచా రం చేసే 'గుజరాత్ అభివృద్ధి నమూనా' నినాదం కూడా ప్రవాస గుజరాతీల సృష్టి. ఎట్టి పరిస్థితులలోనైనా అమెరికాకు వెళ్ళి స్థిరపడడం మాత్రమే జీవిత లక్ష్యంగా గుజరాత్ లోని కొన్ని ప్రాంతాల యువతలో ఉన్నది. ఆ లక్ష్య సాధనకు సక్రమ లేదా అక్రమ మార్గాలతో సంబంధం లేదు. 2007లో తెలంగాణ రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలుగా ఉన్న కాసీపేట లింగయ్య, సోడెం బాపురావుల కుటుంబసభ్యుల పేర పాస్ పోర్టులు పొంది అమెరికాకు వెళ్ళే ప్రయత్నంలో పట్టుబడ్డ గుజరాతీలు మచ్చుకు ఒక ఉదాహరణ మాత్రమే. అభివృద్ధిలో సమానవకాశాలు ఉంటే అడ్డదారిలో అమెరికాకు వెళ్ళడానికి యువత ఎందుకు ప్రాధ్యాన్యమిస్తుందనేది అంతుపట్టని విషయం. సూరత్, అహ్మదాబాద్ నగరాల నుంచి విదేశాలకు వచ్చి వ్యాపారాలు చేసే వారి గురించి గొప్పగా చెప్పుకుంటారు. అయితే దంగ్, మహెసనా ఇత్యాది ప్రాంతాల నుంచి వచ్చి, చాలీచాలనీ జీతాలతో వెట్టి చాకిరీ చేసే వారు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారనే వాస్తవాన్ని మాత్రం విస్మరిస్తారు. ఆర్థికంగా వ్యాపారవర్గాలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి గుజరాత్ లో జరిగింది కానీ సగటు ప్రజాభివృద్ధి ఇప్పటికీ దేశంలోని పలు ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉన్న విషయాన్ని విస్మరించరాదు. 1990 దశకంలో బేగంపేటలోని విమానాశ్రయం తో పోల్చితే అహ్మదాబాద్ విమానాశ్రయం చాలా వెనుకబడి ఉన్నది. హైదరాబాద్ నుంచి కువైత్, ఒమన్ దేశాలకు అహ్మదాబాద్ మీదుగా విమానాలు రాకపోకలు సాగించేవి. మొదటిసారిగా గుజరాత్ లో మకాం వేసిన అప్పటి బిజెపి ప్రధాన కార్యదర్శి వెంకయ్యనాయుడు ఈ రకంగా నడిచే విమానం ద్వారా ఒకసారి హైదరాబాద్ నుంచి పచ్చళ్ళను తెప్పించుకొన్నారు. ఆ కాలంలో అహ్మదాబాద్ లో ఆగే మన తెలుగు ప్రవాసులు విమానాశ్రయాన్ని లేదా నగరాన్ని చూసి ముక్కున వేలేసుకోనేవారు. ఆర్థికాభివృద్ధి క్రమంలో సామాజిక సమతుల్యత దెబ్బతిన్నది. సోమనాథ్ మందిరం విధ్వంసం మొదలు స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారి రక్తం ఏరులై ప్రవహించిన 1969 అహ్మదాబాద్ మతకలహాలు, ఆ తర్వాత గోద్రా అల్లర్లతో దేశ రాజకీయాలను సమూలంగా మార్చింది గుజరాత్ నేల. మతం ఆధారంగా దేశ విభజనకు పట్టుబట్టిన మహమ్మద్ అలీ జిన్నా స్వయాన ఒక గుజరాతీ. ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి కూడా విదేశాలలోని గుజరాతీల పట్ల ప్రత్యేక అభిమానాన్ని వ్యక్తం చేసే నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక వారితో పాటు ఇతర ప్రవాస భారతీయులను రాజకీయంగా తన వైపు ఆకర్షించుకోవడంలో సఫలీకృతులయ్యా రు. భావోద్వేగ రాజకీయాల ఆధారంగా దేశవిదేశాలలో ఉన్న ఎవరినైనా బిజెపి వదలడం లేదు. అగ్రనాయకత్వంలో ఈ రకమైన ప్రబల ఆకాంక్ష, చిత్తశుద్ధి, దృఢసంకల్పం ఉన్నప్పుడు కమలం వికసించడం సహజమే కదా.

# మోదీ మినహా బీజేపీ బలమేమిటి?

ఇటీవల గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు పలు ప్రధానమైన అంశాలను స్పష్టం చేశాయి. దేశ రాజకీయాల్లో బిజెపి ఒక ప్రబల శక్తిగా వర్ధిల్లడానికి ప్రధాన కారణం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్న విషయమై ఎవరికీ పెద్దగా భేదాభిప్రాయం లేదు. గుజరాత్ లో బాగా దెబ్బతిన్నప్పటికీ కాంగ్రెస్ ను పూర్తిగా తుడిచిపెట్టడం సాధ్యం కాదని, ప్రజల అసంతృప్తిని ఎదుర్కొనేందుకు కేవలం మోదీ హవా మాత్రమే సరిపోదని హిమాచల్ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. కాంగ్రెస్ బలహీనమైన చోట ఆమ్ ఆద్మీ లాంటి ప్రాంతీయ పార్టీ ప్రవేశిస్తే ప్రజలు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్న విషయం గతంలో పంజాబ్ నిరూపిస్తే, ఇప్పుడు గుజరాత్ లో ఆ పార్టీకి వచ్చిన ఓట్ల శాతాన్ని బట్టి స్పష్టమవుతోంది. గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించకుండా కేవలం 0.1 శాతం ఓట్లు సాధించి, అన్ని సీట్లలో డిపాజిట్ కోల్పోయిన ఆప్ ఈసారి దాదాపు 13 శాతం ఓట్లతో 5 సీట్లు సాధించడం విస్మరించదగిన పరిణామం కాదు. గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో 15 శాతం ఓట్లు తగ్గాయి. అందులో కేవలం 5 శాతం బిజెపి వైపు మొగ్గు చూపితే 10 శాతం ఆప్ వైపు మళ్లాయి. మోదీ వ్యక్తిగత ప్రచారంతో పాటు ముక్కోణపు పోటీ వల్ల గుజరాత్ లో బిజెపి ఘన విజయం సాధించడంలో విశేషం లేదు కానీ ప్రతి ప్రాంతంలోనూ సంస్థాగత బలం ఉన్న కాంగ్రెస్ ఇంతగా కునారిల్లిపోవడానికి కారణం ఏమిటి? 2017లో బిజెపి ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో కూడా విజయం సాధించిన కాంగ్రెస్ ఈసారి ఎందుకు పేలవమైన ప్రదర్శన చేసింది? రెండు నెలల క్రితం సిఎస్-డిఎస్-లోక్ నీతి నిర్వహించిన సర్వేలో గుజరాత్ లో 54 శాతం మంది ప్రజలు మార్పుకావాలని చెప్పినప్పటికీ ఆ ప్రజల విశ్వాసం చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమైంది. మరో వైపు మోదీ గుజరాత్ లో ఇవే తన చివరి ఎన్నికలన్నట్లుగా పోరాడారు. స్వంత గడ్డకు చెందిన నేత ప్రధానమంత్రి కావడం, ఆత్మగౌరవ నినాదాన్ని చేపట్టడం, మీలో ఒకడినంటూ ఎండా, వానల్ని లెక్క చేయకుండా వందలాది కిలోమీటర్ల రోడ్ షోలు నిర్వహించడం ప్రజల్లో సానుభూతిని రేకెత్తించింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దుతో పాటు హిందుత్వ ఎజెండా పెద్దగా ఫలించలేదని, కేవలం మోదీ మూలంగానే గుజరాత్ లో మరోసారి విజయం సాధించగలిగామని బిజెపి నేతలే అంటున్నారు. యోగి ఆదిత్యనాథ్ తో పాటు ఇతర ప్రాంతాల నేతల సభలకు జనం పెద్దగా హాజరు కాలేదు కాని మోదీ సభలకు ప్రజలు వెల్లువెత్తారు. అయితే గుజరాత్ ఎన్నికల ఫలితాలు దేశ మనోభావాలను ప్రతిబింబిస్తాయా అన్నది చర్చనీయాంశం అవుతోంది. ఏ రాష్ట్ర ఎన్నికలూ మొత్తం దేశ ప్రజల మనోభావాలను ప్రతిబింబించే అవకాశాలు లేవు. అలా అయితే హిమాచల్ ఎన్నికల ఫలితాలు కూడా దేశ ప్రజల మనోభావాలను ప్రతిఫలిస్తాయని వాదించాల్సి ఉంటుంది. గుజరాత్ ఎన్నికల ఫలితాలు దేశంలో ఉన్న పరిస్థితికి సంకేతాలు కావని ఎన్ సిపి నేత శరద్ పవార్ అనడంలో వాస్తవం ఉన్నది. 2017లో గుజరాత్, హిమాచల్ లలో బిజెపి విజయం సాధించినప్పటికీ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ లలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గుజరాత్ లో కనపడ్డ మోదీ ప్రభంజనం హిమాచల్ ప్రదేశ్ లో ఎందుకు వీయలేదు, మోదీ ప్రచారం చేసిన డబుల్ ఇంజన్ సర్కార్ నినాదం హిమాచల్ ప్రజలు ఎందుకు స్వీకరించలేదో కూడా చర్చనీయాంశం కావాలి. గుజరాత్ లో లాగా హిమాచల్ లో కూడా ఆయన పూర్తి శక్తి ప్రదర్శించారు. ఆరు నెలల ముందే తన ప్రచారాన్ని ప్రారంభించారు. మే నెలలో ధర్మశాలలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో రెండు రోజుల పాటు సమావేశాలు ఏర్పర్చి మోదీ ప్రసంగించారు. కేంద్రంలో తన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేళ్లయిన సందర్భంగా సిమ్లాలో ముఖ్యమంత్రి జైరామ్ థాకూర్ తో కలిసి ఓపెన్ జీప్ లో భారీ రోడ్ షోను నిర్వహించారు. అప్పటి నుంచీ నవంబర్ లో ఎన్నికలు జరిగేంత వరకూ హిమాచల్ అంతటా సుడిగాలిలా నెలకు రెండు, మూడు పర్యటనలు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఒకే రోజు పలు ర్యాలీలు నిర్వహించారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్, ఐఐటి, పలు జల విద్యుత్ ప్రాజెక్టులు, బిలాస్ పూర్ లో ఎయిమ్స్, ఔషధ పరికరాల పార్కు, జాతీయ రహదారుల విస్తరణ ప్రాజెక్టులు పుంఖానుపుంఖాలుగా ప్రారంభించారు. మీరు వేసే ప్రతి ఓటు ప్రధానిగా నేను బలం పుంజుకునేలా చేస్తుంది అని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతి, అస్థిరత, కుంభకోణాలు తాండవిస్తాయని, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని హెచ్చరించారు. గుజరాత్ లో లాగా మోదీతో పాటు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, యోగీ ఆదిత్యనాథ్ తో పాటు పలువురు ముఖ్యమంత్రులు సభలు నిర్వహించారు. అయినప్పటికీ హిమాచల్ లో బిజెపికి బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ మాత్రమే కనపడడంతో ప్రజలు ఆ పార్టీ వైపు మొగ్గు చూపారు. గుజరాత్ లో లాగా హిమాచల్ లో మోదీ స్థానికుడు కారు కనుక అక్కడ ఆత్మగౌరవ నినాదాన్ని మోదీ చేపట్టలేదు. స్థానిక ప్రజల అసంతృప్తిని మోదీ జనాకర్షణ అధిగమించలేక పోయింది. కాంగ్రెస్ లో ఎన్ని లుకలుకలు ఉన్నప్పటికీ ప్రజలు తప్పనిసరి పరిస్థితిలో ఆ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతోంది. నిజంగా కాంగ్రెస్ బలోపేతమై, ప్రజల్లో ఉధృతంగా ప్రవేశించి, ప్రజా సమస్యల్ని ప్రస్తావించి కోల్పోయిన అభిమానాన్ని చూరగొంటే ఆ పార్టీ పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేదనడంలో సందేహం లేదు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీయే ఆలోచించుకోవాలి. ఇవాళ హిమాచల్ లో స్థానిక కారణాల వల్ల కాంగ్రెస్ గెలిచినప్పటికీ దేశవ్యాప్తంగా ఆ పార్టీ చాలా దయనీయ స్థితిలో ఉన్నది. 2023లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, కర్ణాటక, తెలంగాణతో పాటు పది రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ భవిష్యత్ ను తేల్చనున్నాయి. 2019లో కాంగ్రెస్ 421 అసెంబ్లీ సీట్లకు పోటీ చేస్తే 198 సీట్లలో డిపాజిట్ కోల్పోయింది. ఉత్తరప్రదేశ్ లో ఒకప్పుడు రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహించిన అమేథీలో నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ కు డిపాజిట్ దక్కలేదు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయబరేలీలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతైంది. భవిష్యత్ లో ఇక ఉత్తరప్రదేశ్ లో పోటీ చేసే విషయం గాంధీ కుటుంబం మరిచిపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. నిజానికి ప్రస్తుతం దేశంలోని 4033 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకున్న స్థానాలు కేవలం 650 మాత్రమే. 1182 అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోయింది. 2017 గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం ఒక్క సీటులో డిపాజిట్ కోల్పోగా, ఈ ఎన్నికల్లో 42 సీట్లలో డిపాజిట్ కోల్పోయింది. దాదాపు 12 రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు ఎమ్మెల్యేలు లేకపోవడమో, లేక ఒకరిద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండడమో గమనించవచ్చు. ఆప్ మూలంగా కాంగ్రెస్ ఓటు బ్యాంకు క్రమంగా క్షీణించే పరిస్థితి ఏర్పడింది. 2019 లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ పోటీ చేసిన కేరళలోని వాయనాడులో కాంగ్రెస్ కు 64.81 శాతం ఓట్లు రాగా, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గంలో ఆ పార్టీ ఓట్లు 27 శాతం తగ్గిపోయాయి. కేరళలో మోదీ హవా ఏమీ లేదు. మరి కాంగ్రెస్ ఓట్లు ఎందుకు తగ్గినట్లు? బిజెపి వైపు నుంచి చూస్తే 4033 అసెంబ్లీ స్థానాల్లో బిజెపి గెలుచుకున్న స్థానాలు 1383 మాత్రమే. ఇందులో దాదాపు 830 సీట్లు గుజరాత్, ఏడు ఉత్తరాది రాష్ట్రాల్లోనే సాధించుకుంది. దేశ వ్యాప్తంగా బిజెపి కూడా దాదాపు 583 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. అసెంబ్లీ స్థానాల రీత్యా బిజెపి మొత్తం సీట్లలో 32 శాతమే గెలుచుకోగలిగింది, ఇప్పటికీ సగం అసెంబ్లీ సీట్లు ప్రాంతీయ పార్టీల చేతుల్లోనే ఉన్నాయి. మరి బిజెపి దేశవ్యాప్త పార్టీ అయ్యేందుకు మోదీ రానున్న రెండేళ్లలో మరింత కృషి చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలే ఆయనకు ఎక్కువ శిరోభారం అని చెప్పక తప్పదు. మరో ఏడాదిన్నర కాలంలో సార్వత్రక ఎన్నికలున్న రీత్యా బిజెపి ముందు తీవ్రంగా ఆలోచించదగ్గ అంశాలు ఎన్నో ఉన్నాయి.

## ఛాన్సలర్ గా విద్యారంగానికి చెందిన ఎక్స్‌పర్ట్

### సేమ్ ప్లాన్ అమలులో తెలంగాణ సర్కార్

హైదరాబాద్ , డిసెంబర్ 14, :కేరళలోని విజయన్ సర్కార్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు మధ్య గత కొంత కాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. గవర్నర్‌కు ఛాన్సలర్ అధికారాలు కోత విధించిన కేరళ అసెంబ్లీ మాదిరిగానే తెలంగాణలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతోందా అనే చర్చ తెరపైకి వస్తోంది. తెలంగాణలోనూ కొంత కాలంగా ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య విభేదాలు భగ్గుమంటున్నారు. వివిధ అంశాలపై ప్రగతి భవన్‌కు రాజ్ భవన్‌కు మధ్య వైరం తారాస్థాయికి చేరాయి. ప్రభుత్వం పంపిన కొన్ని బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో ఉంచడం మరింత వివాదాస్పదం అవుతోంది. గవర్నర్ పదవులకు కోత విధించేలా కేసీఆర్ సర్కార్ నిర్ణయం తీసుకోబోతోందనే ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. ఈ నెలలో అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఉన్నాయి. ఈ సమావేశాల్లో ఆ దిశగా ప్రభుత్వం గవర్నర్‌కు షాక్ ఇవ్వబోతోందనే టాక్ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా వ్యవహరించే గవర్నర్‌ను ఆ బాధ్యతల నుంచి తొలగించే బిల్లుకు మంగళవారం కేరళ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశంలో ఈ బిల్లు ఆమోదం పొందినట్టు స్పీకర్ ఏఎన్ శ్యాంసీర్ ప్రకటించారు. ఇప్పటి వరకు యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా వ్యవహరించిన గవర్నర్ స్థానంలో విద్యారంగానికి చెందిన ఎక్స్‌పర్ట్‌లను ఛాన్స్ లర్‌గా నియమించబోతున్నట్టు బిల్లులో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రభుత్వం, ప్రతిపక్షాల నడుమ వాదోపవాదాలు జరిగాయి. ఈ బిల్లుకు తొలుత అనుకూలంగానే స్పందించిన విపక్షం పలు సవరణలు సూచించింది. ఛాన్సలర్‌గా గవర్నర్‌కు బదులుగా ఆ స్థానాంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి లేదా కేరళ హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఉండాలని సూచించింది. వారిని ఎంపిక చేసే కమిటీలో సీఎంతో పాటుగా ప్రతిపక్ష నేత, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని ప్రతిపక్షం సూచించగా ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకారం తెలుపలేదు. దీంతో విపక్ష నాయకులు సభను బహిష్కరించారు. ఆ తర్వాత ఈ బిల్లు ఆమోదం పొందినట్టు స్పీకర్ వెల్లడించారు.

# కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది...?

హైదరాబాద్, డిసెంబర్ 14, :తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చిన్న పాటి సునామీ వచ్చినట్లుగా పరిస్థితి మారుతోంది. టీ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని నియమించిన తర్వాత ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఇంకా చల్లారలేదు. రేవంత్ రెడ్డి కింద పని చేయలేమంటూ ఇప్పటికీ సీనియర్లు వెళ్తూనే ఉన్నారు. కొద్ది రోజుల కిందటే మర్రిశశిధర్ రెడ్డి గుడ్ బై చెప్పారు. అంతటితో ఆగడం లేదు. తాజాగా కాంగ్రెస్ హైకమాండ్ పలు కమిటీల్ని ప్రకటించడంతో మరోసారి తెరపైకి అసంతృప్తి బయటకు వచ్చింది. ఇది దావాలనంలా మారుతోంది. ఒక్కొక్కరు మీడియా ముందుకు వచ్చి తమదైన శైలిలో రాజకీయం చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరంతా తమ పార్టీపైనే పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని ఎవరూ ఓడించలేరని.. ఆ పార్టీని ఆ పార్టీయే ఓడించుకుంటుందని.. చాలా కాలంగా ఆ సెటైర్ రాజకీయవర్గాల్లో ఉంది. ఇదేమీ అబద్ధం కాదు. ప్రజలు ఓడించడానికి కూడా కాంగ్రెస్ నేతలే కారణం. ఆ పార్టీని ఆ పార్టీనే ఓడించుకుంటుం



దనడానికి గత రెండు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలే సాక్ష్యం. ఎవరికి వారు తామే సీఎం అభ్యర్థి అనుకుని.. పార్టీ గెలిస్తే ఇతర నేతలు పోటీ వస్తారన్న ఉద్దేశంతో కుట్రలు చేసుకుని రాజకీయాలు చేశారు. ఫలితంగా తెలంగాణ ఇచ్చిన ఇమేజ్ ఉన్నా.. రెండు సార్లు పార్టీ ఓడిపోయింది. ఇక భవిష్యత్ లేదనుకున్నవారుఇతర పార్టీల్లో ఆఫర్లు చూసుకుని వెళ్లిపోయారు. అటు టీఆర్ఎస్‌కు వెళ్లిపోయిన వాళ్లు వెళ్లిపోయారు.. బీజేపీలో చేరిన వాళ్లు చేరారు. పోనీ ఉన్న వాళ్లయినా కలసికట్టుగా పోరాడుతున్నారా అంటే అదీ లేదు. కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ నేతలు సొంత పార్టీ పైనే అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డిని నియమించిన తర్వాత పార్టీకి ఓ ఊపు వచ్చిందని అనుకున్నారు. కానీ దాన్ని విజయ వంతంగా నేలకు దించడంలో అసంతృప్త వాదులందరూ కలిసి పోరాడారు. టీ పీసీసీ ఏ కార్యక్రమం చేపట్టినా వెంటనే కోమటిరెడ్డి లేదా.. జగ్గారెడ్డి.. లేకపోతే మరో సీనియర్ నేత రచ్చ ప్రారంభించే వారు. అలా ప్రారంభించిన వివాదాలు.. చివరికి.. కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో చూస్తామనే దాకా వచ్చాయి. మునుగోడు ఉపఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సు చేసి మరీ పాల్వాయి స్రవంతికి టిక్కెట్ ఇప్పించారు..కానీ తర్వాత ఆయన కాంగ్రెస్ ఓటమికి కృషి చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే.. కాంగ్రెస్ పైనే పోరాడిన కాంగ్రెస్ నేతల జాబితా ఎక్కువగానేఉంది. తాము కాంగ్రెస్‌లో ఎప్పటి నుంచో ఉన్నామని.. ఇప్పుడు రేవంత్ రెడ్డి వచ్చి పీసీసీ చీఫ్ అయి.. పార్టీ గెలిస్తే సీఎం అయితే.. తాము ఎందుకు అంగీకరిస్తామని కోమటిరెడ్డి బ్రదర్స్ నేరుగానే చెప్పారు. ఆయనను తాము ఎందుకు సీఎం చేయాలని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నిజానికి కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ రెడ్డి సీఎం అవుతారో లేదో ఎవరికీ తెలియదు. కాంగ్రెస్ హైకమాండ్ ఎవరికి చాన్సిస్తే వారు సీఎం అవుతారు. ఆ విషయం కాంగ్రెస్ నేతలకు తెలియనిదికాదు. కానీ ఆయనకే ఎక్కువ చాన్సులున్నాయి కాబట్టి.. ఆ పరిస్థితి రాకూడదని. కాంగ్రెస్ పై పోరాడుతున్నారని చెప్పకనే చెబుతున్నారు. అసలు గెలవకుండానే.. కాంగ్రెస్ గెలిస్తే ఎవరు సీఎం అన్న దగ్గర వివాదాలు తెచ్చుకుని కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు పోరాడుకుంటున్నారు. పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారు. ఒకరి తర్వాత ఒకర తెరపైకి వస్తూనే ఉన్నారు. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ కూడా బయటకు వచ్చారు. పార్టీలో కోవర్టులున్నారని ఆరోపించారు. నిజానికి ఆయనే బీజేపీ నేతలతో చర్చలు జరిపారన్న ప్రచారం జరుగుతోంది. అయినా ఆయన ఇలా తెర మీదకు వచ్చి విమర్శలు చేశారు. జగ్గారెడ్డి ఎప్పుడూ చేస్తూనే ఉంటారు. ఇలాంటి వారు ముందుగా... కాంగ్రెస్ గెలిస్తేనే.. ఇతరపదువుల గురించి చర్చ వస్తుందని.. గెలవకపోతే.. మొదటికే మోసం వస్తుందని గమనించలేకపోతున్నారు. ఇతర నేతలకు చాన్స్ వస్తుందేమో అని మత రాజకీయ జీవితం.. తమ పార్టీ రాజకీయ భవిష్యత్ తోనూ ఆడుకుంటున్నారు. పార్టీ గెలిస్తే వచ్చే పదవులే కీలకం.. పార్టీ పదవులు కాదు.. ఈ చిన్న లాజిక్‌ను మిస్సయి... అధికారం కోసం హోరాహోరీ తలపడుతున్న బీజేపీ, టీఆర్ఎస్‌లతో తాము పోటీ పడకుండా..తమలో తాము కలహించుకుంటోంది.. కాంగ్రెస్. ఇక ఆ పార్టీ రేసులో ఉంటుందని ఎవరైనా అనుకుంటారా?

## జూపల్లి దారెటు..?



మహబూబ్ నగర్, డిసెంబర్ 14, :సీనియర్ నేత, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ పై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ మేరకు తన అనుచరులకు ఆయన సంకేతాలు పంపారు. గులాబీ పార్టీలో ఇమడలేకపోతున్న జూపల్లి కృష్ణారావు త్వరలో పార్టీకి రాజీనామా చేస్తున్నారని తెలిసింది. టీఆర్ఎస్ లో ఉంటే తనకు భవిష్యత్ లేదని జూపల్లి భావిస్తున్నారు. గత కొంతకాలంగా ఆయన అసంతృప్తితో ఉన్నారు. పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉన్నారు. చివరకు ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చినా ఆయన కార్యక్రమంలో కన్పించ లేదంటే టీఆర్ఎస్ పార్టీ పట్ల ఆయన ఎంత అసంతృప్తిగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. జూపల్లి కృష్ణారావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మంత్రి పదవికి రాజీనామా చేసి వచ్చి మరీ టీఆర్ఎస్ లో చేరారు. కాంగ్రెస్ అప్పటికి అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన పదవిని పక్కన పెట్టి మరీ 2011లోనే ఆయన టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొల్లాపూర్ లో పట్టున్న జూపల్లి కృష్ణారావు ఐదు సార్లు కొల్లాపూర్ నుంచి ప్రాతినిధ్యం వహించారు. 2004లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రికార్డు ఆయన కెరీర్ లో ఉంది. 2014లో గెలిచిన జూపల్లి కృష్ణారావుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తన మంత్రివర్గంలో చోటు కల్పించారు. ఆయన కూడా జిల్లాలో అందరినీ కలుపుకుని వెళుతూ పార్టీని మరింత బలోపేతం చే?సే ప్రయత్నం చేశారన్నది గులాబీ పార్టీలో ప్రతి ఒక్కరూ అంగీకరించేదే. . అయితే 2018 ఎన్నికల్లో మాత్రం జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నుంచి ఓటమి పాలయ్యారు. అప్పుడు గెలిచిన బీరం హర్షవర్ధన్ రెడ్డి అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి కొల్లాపూర్ లో రెండు వర్గాలు తయారయ్యాయి. జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్సీ పదవి వస్తుందని భావించినా అటువంటిదేమీ జరగక పోగా, వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్ లకే టిక్కెట్లు అని కేసీఆర్ ప్రకటించడం కూడా జూపల్లి కృష్ణారావు అసహనానికి కారణమయింది. తొలి నుంచి నమ్ముకున్న తనను కాదని మధ్యలో పార్టీలో చేరిన బీరంను హైకమాండ్ ప్రోత్సహించడాన్ని ఆయన సహించలేకపోతున్నారు. అందుకే హర్షవర్ధన్ రెడ్డిపై ఆయనక కాలు దువ్వుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చకు రావాలని పట్టుబడుతున్నారు. అంతేకాదు ఇటీవల కాలంలో బీరం హర్షవర్ధన్ రెడ్డికి వ్యతిరేకంగా కరపత్రాలను ముద్రించి నియోజకవర్గంలో పంచుతున్నారు. దీంతో పాటు మండలాల వారీగా ఆత్మీయ సదస్సులను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనికి జూపల్లి మరో ప్రస్థానం అని పేరు పెట్టి మరీ మండలాల వారీగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలతో నిరంతరం టచ్ లో ఉంటున్న జూపల్లి త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. హర్షవర్ధన్ రెడ్డితో పేచీ చివరకు పార్టీ మారే స్థి?తికి తీసుకువచ్చింది. అయితే ఆయన బీజేపీలో చేరేందుకు సిద్ధంగా లేరు. అలాగే తాను దశాబ్దకాలం పాటు ఉన్న కాంగ్రెస్ లోకి వెళ్లడం కూడా ఆయనకు ఇష్టం లేదు. ఆయన మరోసారి స్వతంత్ర అభ్యర్థిగానే బరిలోకి దిగడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలలోనూ కొల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలను తన అనుచరులనే ఎన్నికయ్యేలా చూసుకున్నారు. దీంతో ఆయనకు పట్టు పెరిగింది. ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ తరుపున తన అనుచరులను బరిలోకి దింపి సవాల్ విసిరి మరీ గెలిపించుకున్నారు. ఇప్పుడు అదే తరహాలో తాను పోటి చేసి గెలిచి ఏ పార్టీ అధికారంలోకి వస్తే అందులోకి వెళ్లాలన్న యోచనలో జూపల్లి కృష్ణారావు ఉన్నారని తెలిసింది. తిరిగి టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్న అంచనాలు ఉండటంతో ఆయన కాంగ్రెస్, బీజేపీలో చేరకూడదని నిర్ణయించుకున్నారని చెబు?తున్నారు. మొత్తం మీద జూపల్లి ఏ పార్టీలో చేరకుండానే అధికార పార్టీ ఎమ్మెల్యే కావాలన్న ఆలోచనలో ఆయన ఉన్నారని సన్నిహితులు చెబుతున్నారు.

# డిసెంబర్ 23న కొచ్చిలో ఐపీఎల్ వేలం




చెన్నై, డిసెంబర్ 14,:ఐపీఎల్ వేలానికి సన్నాహకాలు మొదలయ్యాయి. డిసెంబర్ 23న కొచ్చిలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం జరగనుంది. ఈ వేలంలో 273 మంది భారత ఆటగాళ్ళు, 132 మంది విదేశీ ప్లేయర్లు పాల్గొననున్నారు. మొత్తం 87 స్లాట్ ల కోసం 405 మంది బరిలో ఉన్నారు. ఐపీఎల్ 2023 కోసం మినీ వేలంలో పాల్గొనబోయే ఆటగాళ్ల జాబితా సిద్ధం అయ్యింది. 273 మంది దేశీయ, 132 మంది విదేశీ ఆటగాళ్లు వేలంలో పాల్గొనబోతున్నారు. ఇందులో 119 మంది క్యాప్డ్ ప్లేయర్లు, 282 మంది అన్ క్యాప్డ్ ఆటగాళ్లు ఉన్నారు. ఆయా ఫ్రాంచైజీల్లో మొత్తం 87 స్లాట్ లు ఖాళీగా ఉన్నాయి. 30 మంది విదేశీ ప్లేయర్లను తీసుకోవచ్చు. ఓవర్సీస్‌కు చెందిన 19మంది ఆటగాళ్లు రూ. 2 కోట్ల ప్రారంభ ధరతో బరిలోకి దిగనున్నారు. రూ. 1.5 కోట్లు బేస్ ధరతో 11 మంది ఆటగాళ్లు ఉన్నారు. కోటి రూపాయల బేస్ ధరతో 20 మంది బరిలో ఉన్నారు. అందులో ఇద్దరు భారత ఆటగాళ్లు మనీష్ పాండే, మయాంక్ అగర్వాలు కూడా ఉన్నారు. హైదరాబాద్: అన్ని జట్లలోకి తక్కువ మంది ఆటగాళు, ఎక్కువ ఖాళీ స్లాట్‌లు ఉన్న జట్టు హైదరాబాద్. పర్స్‌లోనూ భారీగా నిల్వలు ఉన్నాయి. ప్రస్తుతం 12 మంది ఆటగాళ్లు ఉండగా.. మరో 13 స్లాట్‌లు ఖాళీ. వీటి కోసం రూ. 42.25 కోట్ల సొమ్ముతో ఆ జట్టు వేలంలోకి దిగనుంది.

చెన్నై: ప్రస్తుతం 18 మంది ఆటగాళ్లు ఉండగా.. అందులో ఆరుగురు ఓవర్సీస్‌కు చెందిన వారు. 7 స్లాట్‌లు అందుబాటులో ఉండగా రూ. 20.45 కోట్లు ఖర్చు చేసే అవకాశం ఉంది.

ముంబయి: ఈ రిలయన్స్ జట్టులో ఇంకా 9 మందిని తీసుకొనే అవకాశం ఉంది. దానికోసం రూ. 20.55 కోట్లను ఖర్చు చేయొచ్చు.

కోల్‌కతా: అన్ని ఫ్రాంచైజీల్లోకి తక్కువ నగదు అందుబాటులో ఉన్న జట్టు ఇదే. కేవలం రూ. 7.05 కోట్లు మాత్రమే ఉన్నాయి. అయితే 11 స్లాట్‌లు ఉండటం గమనార్హం.

బెంగళూరు: ఒక్కసారైనా కప్‌ను దక్కించుకోవాలని భావిస్తున్న స్టార్ ప్లేయర్ల జట్టు బెంగళూరులో 7 స్లాట్‌లు ఖాళీగా ఉన్నాయి. దీనికోసం ఆ జట్టు దగ్గర కేవలం రూ. 8.75 కోట్లు మాత్రమే ఉన్నాయి.

దిల్లీ: జట్టుకు 5 స్లాట్‌లు ఖాళీగా ఉన్నాయి. ఉన్న 20 మందిలో ఆరుగురు విదేశీయులు. ఇక మిగిలిన వారికోసం రూ. 19.45 కోట్ల వరకు ఖర్చు పెట్టే వీలుంది.

రాజస్థాన్: అరంగేట్ర కప్ విజేత రాజస్థాన్ జట్టులో 16 మంది ఆటగాళ్లు ఉన్నారు. మరో 9 స్లాట్‌లు ఖాళీ ఉన్నాయి. వారి దగ్గర రూ. 13.2 కోట్లు ఉన్నాయి. వీటితో ఆ 9 మందిని కొనుగోలు చేయాలి.

పంజాబ్: కొత్త కెప్టెన్‌ను నియమించిన పంజాబ్ జట్టులో ఇప్పుడు 16 మంది ఆటగాళ్లు ఉన్నారు. మరో 9 స్థానాలు ఖాళీ. దీని కోసం రూ. 32.2 కోట్లను ఖర్చు పెట్టే అవకాశం ఉంది.

గుజరాత్: గత సీజన్ ఛాంపియన్ అయిన గుజరాత్ జట్టులో 18 మంది ఉండగా.. మరో ఏడుగురిని దక్కించుకొనేందుకు అవకాశం ఉంది. దీని కోసం రూ. 19.25 కోట్లను వెచ్చించనున్నారు.

లఖ్ నవూ: 10 స్లాట్‌లు ఖాళీగా ఉండగా.. పర్స్‌లో రూ. 23.35 కోట్లు ఉన్నాయి. ఇందులో నలుగురు విదేశీ ఆటగాళ్ల కోటా ఖాళీగా ఉంది.

# ఎవరికి వారు.... టిక్కెట్లు ప్రకటించుకుంటున్న నేతలు

హైదరాబాద్, డిసెంబర్ 14, :కాన్సెప్ట్ ఏదయినా.. లాస్ట్ పంచ్ మనదైతే దాని కిక్కే వేరప్పా.. అంటూ అదేదో సినిమాలో పవన్ కల్యాణ్ చెప్పిన డైలాగ్ ఇన్స్‌పిరేషన్‌తో ముందుకెళ్తున్నారు తెలంగాణ బీజేపీ నేతలు. నియోజకవర్గాల్లో ఎక్కడికక్కడ ప్రత్యర్థులకు సవాళ్లు విసిరే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నంలోనే.. కాస్త శృతి మించుతున్నారు. తామే అభ్యర్థులమన్నట్టు.. టిక్కెట్టేదో కన్ఫామ్ అయిపోయినట్టు.. స్టేట్మెంట్లు ఇచ్చేస్తున్నారు. ఆ వ్యవహారమే ఇప్పుడు పార్టీలో కొత్త రచ్చకు కారణమవుతోంది. ఓ పద్ధతీపాడూ లేకుండా? అలాఎలా ప్రకటనలు చేస్తారన్న విమర్శలు సొంతనేతల నుంచే మొదలయ్యాయి. ఇలాంటి ప్రకటనలు చేస్తున్నవారిలో.. కొందరు సీనియర్లు కూడా ఉన్నారు. దీంతో, రాష్ట్ర పార్టీ సారథి బండి సంజయ్ రంగంలోకి దిగారు. వ్యవహారం హీటెక్కకముందే? మేటర్‌ను కట్ చేసే ప్రయత్నం చేశారు. సీనియర్ నేతలకు, అభ్యర్థులుగా చెప్పుకొంటున్న నేతలకు సంజయ్ సుతిమెత్తని వార్నింగ్ ఇచ్చేస్తున్నారు. బీజేపీ తరుపున ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయాలనే విషయంపై ఇటీవల కొంతమంది నాయకులు ఇష్టానుసారం ప్రకటనలు చేస్తున్నారనీ? సీనియర్ నాయకులతో పాటు నియోజకవర్గాల్లో పలువురు నేతలు సైతం? టికెట్ నాదే అంటూ ప్రకటన చేసుకుంటున్నారనీ.. రాష్ట్ర పార్టీ దృష్టికి వచ్చింది. దీంతో వీటికి సంజయ్ ఆదిలోనే చెక్ పెట్టే ప్రయత్నం మొదలెట్టారన్నమాట. బీజేపీలో ఇలాంటి కల్చర్ కుదరదనీ? టిక్కెట్ కేటాయింపు అంశమైనా, ముఖ్యమంత్రి అభ్యర్థి విషయమైనా? హైకమాండ్‌దే ఆఖరు నిర్ణయమనీ కుండబద్దలు కొట్టేశారట బండి సంజయ్. అభ్యర్థిత్వంపై ఎవరికివారు.. అనాలోచితంగా ప్రకటనలు చేయడం.. ఇక్కడ కుదరదంటూ కరాకండిగా చెబుతున్నారట. ఇక నుంచి అందరూ.. కాస్త కంట్రోల్ ఉండాలంటూ? నేతలకు స్మూత్‌గా వార్నింగ్ ఇచ్చారట. ఇండైరెక్టుగా సీనియర్లకూ.. మేటర్ కన్వే చేశారన్నమాట.నేతలు ఇష్టానుసారం ప్రకటనలు చేయడం వల్ల.. ఆయా నియోజకవర్గాల్లో బీజేపీ కండువా కప్పుకోవాలనుకునే ఇతర పార్టీలనేతలు ఒక్కసారిగా వెనకడుగు వేస్తున్నారట. దీంతో కొత్త సమస్యలు వస్తున్నాయన్నది బండి సంజయ్ చెబుతున్న మాట. ఇప్పటికే పార్టీ తరపున ఆశావాహులు ఎవరెవరు? అనే జాబితా మొత్తం అధిష్టానం దగ్గర ఉంది. దానికి, కొత్తగా చేరే వారి పేర్లను జతపరిచి.. ఆ తర్వాత రకరకాల స్కానింగులు, స్క్రుటినీలు జరిపాక? ఫైనల్ డెసిషన్ ఉంటుంది. అభ్యర్థులపై సర్వే కూడా చేస్తుందట బీజేపీ అధిష్టానం. సో.. అప్పటివరకు? నేతలు నోర్లు కంట్రోల్‌లో పెట్టుకోవాలన్నది బండి సంజయ్ సూచన.బండి వార్నింగ్‌కు జూనియర్లు సరే? సీనియర్లు తలొగ్గుతారా? అన్నదే ఇప్పుడు బీజేపీ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. మొత్తానికి, కమలదళంలో అప్పుడే టిక్కెట్ల లొల్లి మొదలైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే? మున్ముందు ఈ జోష్ ఇంకెలా ఉంటుందోనన్న చర్చా జరుగుతోంది.

## ఖమ్మం నుంచి టీటీడీపీ అడుగులు

ఖమ్మం, డిసెంబర్ 14, :తెలంగాణలో రాజకీయంగా మళ్లీ పునర్వైభవం కోసం టీడీపీ సమాయత్తమవుతుంది. ఇటీవల కాలంలో పార్టీకి బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను నియమించిన పార్టీ మరింత దూకుడుగా వెళ్లాలని భావిస్తోంది. ముందుగా పట్టున్న జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. తెలంగాణలో రీబౌన్స్ అయ్యేందుకు యత్నిస్తున్న టీడీపీ ముందుగా తనకు పట్టున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాపై దృష్టి పెట్టింది. ఆది నుంచి తెలంగాణలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టీడీపీకి మంచి క్యాడరే ఉంది. తెలంగాణ ఏర్పాటైన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తన సత్తాను చాటింది. సత్తుపల్లిలో విజయం సాధించింది. 2018 ఎన్నికల్లో టీడీపీ గెలుచుకున్న రెండు స్థానాలు కూడా ఖమ్మం జిల్లావే. సత్తుపల్లి నుంచి సండ్ర వెంకటవీరయ్య విజయం సాధించారు. ఆయన ఆస్థానం నుంచి సైకిల్ గుర్తుపై హ్యాట్రిక్ విజయాన్ని అందుకున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి మెచ్చా నాగేశ్వరరావు విజయం సాధించారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వాళ్లిద్దరూ సైకిల్ దిగి కారు ఎక్కేశారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టిన చంద్రబాబు ఇక్కడ కూడా రాజకీయంగా మళ్లీ పుంజుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తెలంగాణలో బలమైన శక్తిగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు తెలంగాణ పగ్గాలు అప్పగించారు. ఇదే ఊపు కొనసాగించేలా ప్లాన్స్ వేస్తున్నారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ముందుగా పట్టున్న జిల్లాల్లో క్యాడర్‌ను పునరుత్తేజం నింపేందుకు కార్యాచరణ చేపట్టారట. దీనికి ముందుగా ఇప్పటికీ మంచి ఓటు బ్యాంకు, లీడర్లు ఉన్న ఖమ్మం జిల్లాపై దృష్టి పెట్టారు.

## బూర్గంపాడు తాసిల్దార్ భగవాన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన వరద అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు



బూర్గంపాడు (ప్రజాపాలన.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : బూర్గంపహాడ్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భగవాన్ రెడ్డి గారికి ఆహ్వాన పత్రాన్ని అందజేసిన గోదావరి నది వరద ముంపు బాధితుల పోరాట కమిటీ నాయకులు. గోదావరి వరద ముంపు బాధితులకు మెట్ట ప్రాంతంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిసెంబర్ 18న గోదావరిలో వరద బాధితుల జలదీక్ష ఉదయం 10 గంటలకు సారపాకలో ప్రదర్శన, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జల దీక్ష కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానిస్తూ బూర్గంపహాడ్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి కి ఆహ్వాన పత్రాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ హుక్ల, పిఓడబ్ల్యు నాయకురాలు పెదగోని ఆదిలక్ష్మి, నాయకులు జక్కం కొండలరావు, పున్నంచంద్, వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు బట్టు రవి, ఇర్ప మనోజ్, ఎట్టి లక్ష్మణ్, కురసం సుజాత, భూలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎల్.వెంకట్ | మందమర్రి | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| సాయిబాబు | భద్రాద్రి కొత్తగూడెం | 9603149645 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |


## కాంగ్రెస్ వార్ రూమ్ పై దాడి కి నిరసనగా గాంధీభవన్లో కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన..



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 14ప్రజాపాలన ప్రతినిధికెసిఆర్ ప్రభుత్వం గత అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయం పై పోలీసులు దాడి చేసి సభ్యులను అరెస్ట్ చేసి రికార్డులు సీజ్ చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం.. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు గాంధీభవన్కు చేరుకొని కేసీఆర్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరసన తెలుపడం జరిగింది.. అనంతరం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆఫీస్ ముట్టడికి బయలుదేరగా పోలీసులు అడ్డుకోగా కేసీఆర్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా లిచిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూలి.. కెసిఆర్ అవినీతి అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తప్పా అని ప్రశ్నించారు...టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిందని వారి కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమని ఇది తెలిసి భ్రమలో ఉన్న కేసీఆర్,కేటీఆర్ కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచేందుకు కుట్రలు జరుపుతున్నారని ఆరోపించారు.కెసిఆర్ ప్రభుత్వ దాడులకు బెదిరేది లేదని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు ఉందని ప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుందని,దానికి ఆపే శక్తి ఎవరికీ లేదని ఆరోపించారు...ఇలాంటి దాడులకు,కేసులకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని,కేసీఆర్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు,

## చిరు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ చిరు సన్మానం



మధిర డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు చిరు వ్యాపారస్తు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మున్సిపల్ చైర్మన్ మొండితోకలత చిరు సన్మానం చేసిన చిరు వ్యాపారస్తు లుఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులు అధ్యక్షుడు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మాట్లాడుతూఇచ్చిన హామీ నెరవేర్చిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ,మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ కృతజ్ఞతలు తెలిపిన చిరు వ్యాపారులు అభినందనలు తెలిపి ఈ సందర్భంగా వారికి.ప్రత్యేక చొరవతో తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన జడ్పీ చైర్మన్ కమల్ రాజు ఋణపడి ఉంటామని వెల్లడి చిరు వ్యాపారస్తు తెలిపారు ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులు .మధిర మున్సిపాలిటీ లో 80 మంది చిరు వ్యాపారులకు స్థలం కేటాయింపు. మధిర పట్టణంలోని రోడ్ల వెంట ఉన్న చిరు వ్యాపారుల షాప్స్ తొలగించిన విషయం విదితమే అయితే ఆ సమయంలో ఆందోళనకు గురి అయిన వ్యాపారుల అందరికీ తమ వ్యాపారం కోసం అనువైన స్థలం కేటాయిస్తాం అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హామీ ఇచ్చారు కమల్ రాజు భరోసా తో చిరు వ్యాపారులు ధైర్యంగా ఉన్నారు వారికి ఇచ్చిన హామీ మేరకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చిరు వ్యాపారులను, ప్రజాప్రతినిధులను తీసుకొని పలుమార్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ ,జిల్లా కలెక్టర్ ని కలసి వారికి ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని కోరారు ఈ నేపథ్యంలో మధిర మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న స్థలంలో 80 మంది చిరు వ్యాపారులకు స్థలం కేటాయించి వారికి అధికారులు అప్పగించారు దీనితో వారిలో ఆనందోత్సాహాలు నిండాయి వారి సమస్యను పరిష్కరించి అండగా నిలిచిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మున్సిపల్ చైర్మన్ మొండితోకలత ని బుధవారం నాడు ఉదయం మధిర లోని ఆయన నివాసంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక చొరవ తో తమకు ఇచ్చిన హామీ నెరవేర్చిన జడ్పీ చైర్మన్ కమల్ రాజు మున్సిపల్ చైర్మన్ మొండితోకలత ఋణపడి ఉంటామని వారు వెల్లడించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్ ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు కనుమూరు వెంకటేశ్వరరావు అరిగి శ్రీనివాస్ ఓంకార్ మేడికొండ కిరణ్ బి వి ఆర్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ పలువురు టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## షర్మిల పర్యటనను విజయవంతం చేయండి: వైయస్సార్ టిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ మద్దెల



మధిర డిసెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి: ఖమ్మం పట్టణంలోని కరుణగిరి వద్ద వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయం శంకుస్థాపనకు ఈనెల 16వ తేదీన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఖమ్మం రానున్నారని ఆ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దెల ప్రసాదరావు తెలిపారు. బుధవారం మధిరలో నియోజకవర్గం లోని వైయస్సార్ టిపి మండల అధ్యక్షులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన ఉదయం 9 గంటలకు మధిర నియోజకవర్గం లోని పార్టీ ముఖ్య నాయకులందరూ ఖమ్మంకు హాజరై షర్మిలమ్మకు ఘనస్వాగతం పలకాలని ఆయన కోరారు. అనంతరం ఉదయం 10 గంటలకు షర్మిలమ్మ చేతుల మీదుగా కరుణగిరి వద్ద పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేయటం జరుగుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గడిపల్లి కవిత జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్ ఆధ్వర్యంలో షర్మిల పర్యటన విజయవంతం కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన తెలిపారు. షర్మిలమ్మ చేతుల మీదుగా కరుణగిరి వద్ద జరిగే భూమి పూజ కార్యక్రమానికి మధిర నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో చింతకాని, ముదిగొండ, మధిర, బోనకల్లు ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి, సామినేని రవి, ఐలూరి ఉమామహేశ్వర రెడ్డి, షేక్ మౌలానా, వేమిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారానికై 16న ఆర్‌డిఓ ఆఫీసు ముందు ధర్నా




చేవెళ్ల డిసెంబర్ 14, (ప్రజాపాలన): విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మరియు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని. పి డి ఎస్ యూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దానితోపాటు కనీస మౌలిక వసతులు కల్పించాలని , కార్పొరేటు ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు దోపిడీని అరికట్టాలని , అనుమతులు లేని పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 తేదీన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలోని ఆర్ డి ఓ ఆఫీసులో ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో %ూణూఖ% జిల్లా కార్యదర్శి కే,రాజేష్, చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి, కోజ్జంకి జైపాల్, బొజ్జి శ్రీకాంత్, సురేష్, ప్రసాద్,తదితరులు ఉన్నారు.

## గోశాల నిర్మాణానికి 1,50,116 లక్షా యాబై వేల నూట పదహార్లు విరాళం ఇచ్చిన దాతలు



మధిర రూరల్ డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లాలో మెట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పెనుగొలను గ్రామ సమీపాన వేంచేసి ఉన్న మెట్టగుట్ట వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గోశాల నిర్మాణానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు రేగళ్ల.బ్రహ్మారెడ్డి మర్లపాడు గ్రామవాస్తవ్యులు పురం.సంగారావు, తెల్లమేకల.శ్రీనివాసరావు (నాగవరప్పాడు గ్రామ వాస్తవ్యులు) 1,50,116 (లక్షా యాబై వేల నూట పదహార్లు ఈ రోజు విరాళం గా ఇవ్వడం జరిగింది.గోశాల నిర్మాణానికి ముందుకు వొచ్చిన దాతలు ముగ్గరికి ఆలయ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆలయ చైర్మన్ ప్రతాప రెడ్డి,కమిటీ సభ్యులు తెలియజేసారు.

## 18న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) మహాసభ ను జయప్రదం చేయండి



తల్లాడ, డిసెంబర్ 14 (ప్రజాపాలన న్యూస్): జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం లో ముందుండి పోరాడే టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకత్వమే జర్నలిస్ట్ లకు అండ అని జిల్లా ఉపాధ్యక్షులు తోట కిరణ్ అన్నారు. బుదవారం తల్లాడ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన జిల్లా మహాసభల సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సంక్షేమమే లక్ష్యంగా తమ యూనియన్ పనిచేస్తుందన్నారు. యూనియన్ సభ్యత్వం తో రూ.2 లక్షల ప్రమాద బీమా అందజేస్తున్నట్లు తెలిపారు. హెల్త్ కార్డులు, రెట్టింపు సంఖ్యలో అక్రిడిటేషన్ ల మంజూరు, కరోనా సోకిన జర్నలిస్ట్ లకు చేయూత వంటి యూనియన్ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ ఈ నెల 18 న జరగనున్న యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుగ్గిదేవర అజయ్ కుమార్ జర్నలిస్టులు ఎం.డి ముస్తఫా, జంపాల రమణ, తాళ్లూరి దర్గయ్య, మోదుగు జయరాజు, జి. బాబురావు, రుద్రాక్షల నరసింహచారి, పున్నం శ్రీనివాసరావు, కరుణాకర్, రాంబాబు, యాకూబ్, విజయ్, ఇస్నపల్లి శ్రీనివాస్, మేహరాజ్ (రోబో), బి. శ్రీను, జి. శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ఔట్ సోర్సింగ్ పోస్టులకు ఇంటర్వ్యూ

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 14 డిసెంబర్ ప్రజా పాలన : జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా డేటా ఆపరేటర్ లుగా ఔట్సోర్సింగ్ పద్ధతిలో 5 నెలల పాటు పని చేయుటకు ఈనెల 15 న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెలకు రూ.19,500/- లు చొప్పున పారితోషకం అందజేయడం జరుగుతుందని, అభ్యర్థులు బ్యాచిలర్ డిగ్రీతో పాటు కంప్యూటర్ ఆపరేటింగ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 15 న ఉదయం 10:00 గంటలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

## గడపగడపకు బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం



బూర్గంపాడు ( ప్రజాపాలన.)ప్రభుత్వ విప్ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు పాయం రాంబాబు కుటుంబాన్ని పరమర్శించిన బూర్గంపహాడ్ మండలం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత .లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో గుట్ట లక్ష్మీపురం లో ఇటీవల పాయం రాంబాబు తండ్రి పాయం వెంకయ్య , మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించిన బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత కుటుంబ సభ్యుల్ని పరామర్శించడంతోపాటు కుటుంబ సభ్యులకు నేనున్నాను అంటూ భరోసా కల్పించడం జరిగినది వారి యొక్క కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు తెలియజేశారు., వారితో పాటు వార్డ్ నెంబర్ పాలెం దివాకర్ రెడ్డి , మడకం శ్రీను ,నాయకురాలు నాగమణి, నాకిరిపేట నాయకులు సారయ్య, తదితర పార్టీ నాయకులు యువకులు వెళ్లి పరామర్శించారు...

# దివ్యాంగులకు కేటాయించిన భూమిని లాక్కోవద్దు

## ఎన్కతల సమాఖ్య దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వడ్ల మురహరి



వికారాబాద్ బ్యూరో 14 డిసెంబర్ ప్రజా పాలన : దివ్యాంగులకు కేటాయించిన భూమిని లాక్కోవద్దని ఎన్కతల గ్రామ సమాఖ్య దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వడ్ల మురహరి డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామానికి చెందిన ఎన్కతల గ్రామ దివ్యాంగుల సమాఖ్య సంఘం సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్కతల గ్రామానికి చెందిన 120 మంది దివ్యాంగులకు సర్వే నంబర్ 174 లో 20 ఎకరాల భూమిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు కేటాయించినప్పటి నుండి ఇప్పటివరకు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి అనుకూలంగా మార్చుకొనుటకు భూమి నుండి రాళ్ల రప్పలు తీయించామని వివరించారు. మాకు కేటాయించిన భూమి చుట్టూ కాలువలు తీయించామని చెప్పారు. పొలము గట్లపై టేకు చెట్లను కూడా పెంచామని అన్నారు. వర్షపు నీటి నిల్వ కొరకు ఫారం పండు గుంతలు మంచినీటి సౌకర్యం కోసం రెండు బోర్లను వేయించామని తెలిపారు. కరెంటు సౌకర్యము లేకపోవడంతో బోరు మోటర్లు మంజూరు కాలేదని స్పష్టం చేశారు. ఏ జీవనాధారం లేని మా బతుకులను బాగుపరచుకునేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని ప్రస్తుత ప్రభుత్వము లాక్కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వము లాక్కుంటే మాకు చావే శరణ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. రేయింబవళ్లు కష్టపడి రాళ్లు రప్పలు తొలగించి వ్యవసాయానికి అనుకూలంగా మార్చుకున్న భూమిని లాక్కునే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు మొండికేసి బలవంతంగా మా భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే మా కుటుంబ సభ్యులందరము ఆత్మహత్య చేసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎన్కతల గ్రామ దివ్యాంగుల సమాఖ్య సంఘం ప్రధాన కార్యదర్శి తలారి కిష్టయ్య సంఘం సహాయ కార్యదర్శి ఆలంపల్లి బందయ్య కోశాధికారి మన్నె చంద్రయ్య జాయింట్ సెక్రెటరీ మునగాల సంగయ్య తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మధిర మత్స్య సహకార సంఘం వారి సర్వ సభ్య సమావేశం



మధిర డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు జరిగే మత్స్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11లి గంటలకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం ప్రాంగణంలో మత్స్య శాఖ ఖమ్మం ఏ.డి ఆధ్వర్యంలో,సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమానికి మధిర మత్స్య సహకార సంఘ సభ్యులు అందరూ తప్పనిసరిగా సకాలంలో హాజరు కాగలరని మత్స్య సహకార సంఘం వారు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



జన్నారం, డిసెంబర్ 14, ప్రజాపాలన: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వేడ్మ బోజ్జు అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు దాడి చేయడం సరైన నిర్ణయం కాదని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దాడులను నిరసిస్తూ జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ అన్నారు. రాష్ట్రంలో రావుల పాలన పోలీస్ పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దుమాల రమేష్, ప్రధాన కార్యదర్శి పసివుల్లా, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి షోహెల్ షా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మామిడిపల్లి ఇందయ్య, నాయకులు ముత్యం రాజన్న, ప్రశాంత్, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తల్లా మహేష్ గౌడ్ వివాహ వేడుకలు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 14ప్రజాపాలన ప్రతినిధి: బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్ ఈ రోజు వారీ స్వ గృహంలో వివాహ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారిని కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి, వారిని గజమాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మొయిజ్ పాషా, లయన్ కెవి.రమేష్ రాజు మాట్లాడుతూ, ఇలాంటి పెళ్లిరోజు మరిన్ని జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుతున్నాను, ఆకుల సురేష్, గుర్జని యాదయ్య, కప్పరి చందు, మల్లేష్ యాదవ్, మంకాల దాసు, మరియు వివిధ హోదాలలో గల పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటాలే మార్గం: సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు




బోనకల్, డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటాలే మార్గమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ 10 లక్షలు కేటాయించాలన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్కార్డులు, పెన్షన్ ప్రతి నెల మొదటి వారంలోనే ఇవ్వాలన్నారు. ధరణి పోర్టల్లో లొసుగులు తొలగించి, భూములు సమస్యలు పరిష్కరించాలని, రైతుల రుణమాఫీ అమలు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని పిహెచ్సిని 30 పడకల ఆసుపత్రిగా ఆధుకరించి, అన్ని జబ్బులకు వైద్యం అందించే విధంగా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని దళితులకు దళితబంధు, బిసిలకు బిసి బంధు, గిరిజనులకు గిరిజన బంధుపథకాలు అమలు చేయాలన్నారు. ఆర్వోబి కింద జీవనోపాధి పొందే చిరువ్యాపారులను పత్నామ్యాయం చూపకుండా అమానుషంగా ఖాళీ చేయించి, వారి స్వంత స్థలాలను చూపి, వారి జీవనోపాధి మెరుగుకోసం రుణసదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఆర్ అండ్ బి రోడ్లకు త్వరగతిన మరమ్మత్తులు చేయాలని కోరారు. ఈ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ సంగు శ్వేతాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, బొమ్మినేని కొండలరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, శాఖకార్యదర్శులు గుడిద కృష్ణ, యంగల పెద్ద రమేష్, బుర్రి నాగేశ్వరావు, బెజవాడ నరేష్, యంగల కృష్ణవేణి, బెజవాడ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధంపై అవగాహన కల్పించిన ఎంపీడీవో అరుణ రాణి



జన్నారం, డిసెంబర్ 14, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హులికేరి పారిశుధ్యంపై అవగాహన ఆదేశాలతో జన్నారం మండలానికి చెందిన 29 మంది గ్రామ ఐక్య సంఘ సభ్యులతో, నాయకులతో బుధవారం ఎంపీడీఓ అరుణా రాణి మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్యం, విభజన కార్యక్రమాలను వివరించారు. ఇళ్లతో పాటు, గ్రామంలో మెరుగైన పారిశుధ్యం కోసం గ్రామాల సభ్యులందరినీ ప్రోత్సహించాలని అభ్యర్థించారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని స్పష్టం చేశారు. మండలంలోని కలమడుగు, ఇంధన్ పల్లి, మురిమడుగు, గ్రామాలలో ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీఓ రమేష్ పర్యటించారు. మండలంలోని గ్రామాలలో ఉన్న పల్లె ప్రకృతి పార్కులు, ప్రకృతి నర్సరీలను సందర్శించారు. ప్రతి గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ ఆయా నిర్మాణాలను చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, రమేష్, ఏపీఎం, ఏపీఓ, బుచ్చన్న, గ్రామ అధికారులు, ఎంఎస్ నాయకులు, వీఓ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 14 ప్రజాపాలన ప్రతినిధి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో పడిపూజ ఇరుముడి కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు %ు% ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ని రంగాపూర్ సన్నిదాన స్వాములు శాలువతో సన్మానించారు,అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని దైవ ప్రసాదాలు స్వీకరించారు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ,అష్ట ఐశ్వర్యాలతో ,సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు, అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు, గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు, మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలి నిర్వహించారు,ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములులి అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, గురుస్వాములు శ్రీనివాస్,బకున రమేష్ , బోల్గం శ్రీశైలం, శేఖర్,మహేందర్ గౌడ్, ఇటికల గోవర్ధన్ రెడ్డి (స్వామి),యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ ముదిరాజ్,నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్,గణేష్ నాయక్, రాఖీ,సునీల్,శ్రీకాంత్ గౌడ్, మరియు గ్రామస్తులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైన మడుపల్లి పాఠశాల విద్యార్థులు



మధిర డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు ఖమ్మం పట్టణంలోని సర్దార్ పటేల్ స్టేడియం మంగళవారం నాడు జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ టీమ్ సెలక్షన్స్ నందు మధిర మండలంలోని మడుపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.గోపి,సిహెచ్.నందిని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది.వీరు డిసెంబర్ 16 నుండి మంచిర్యాలలో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ క్రీడల్లో పాల్గొంటారని వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పద్మావతి,పిఈటి బొందిలి చైతన్య తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం నాడు పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత,వార్డ్ కౌన్సిలర్లు తోగరు వరలక్ష్మి,మేడికొండ కళ్యాణి,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రాజేశ్వరి, అప్పారావు, కో.ఆప్షన్ సభ్యులు శ్రీనివాసరావు (బుజ్జి) పాల్గొని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగూర్ వలీ,వెంకటేశ్వరరావు,నరసింహారావు, కోటేశ్వరరావు,బాబురావు, కిషోర్,యహెూషువ, కృష్ణయ్య,రామిరెడ్డి,జ్యోతిర్మయి,రాణి, చిట్టిబాబు,సిబ్బంది గౌసుద్దీన్,సూర్య ప్రకాష్ రావు,లూర్ధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి..

### సీపీఐ నాయకులు తాటి వెంకటేశ్వరావు..




తల్లాడ, డిసెంబర్ 14 (ప్రజాపాలన న్యూస్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో తల్లాడ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, దళిత బంధు విషయంలో అర్హులైన ప్రతి ఒక్క దళితుడికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మద్దోజూ శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి ఓర్సు రమేష్, తమ్మారపు వెంకటేశ్వర్లు మండల సహాయ కార్యదర్శి స్వర్ణ పాల్గొన్నారు.

## 45 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 45 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు రాయికల్ పట్టణ వర్తక సంఘం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం వచ్చిన తర్వాత జగిత్యాల ప్రధాన ఆసుపత్రిని 100 నుండి 220 పడకల ఆసుపత్రి గా మార్చడం జరిగిందని అన్నారు. మంత్రి హరీష్ రావు ని కోరగానే జిల్లా ఆసుపత్రిలో 1 కోటి 80 లక్షల తో సిటీ స్కాన్ ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. 12 కోట్ల తో 50 పడకలతో ట్రామా సెంటర్ క్రిటికల్ హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటు కానుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హనుమండ్లు, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్,ఇంతియాజ్, పిఎసిఎస్ చైర్మెన్ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, నాయకులు కిషన్ రావు, నందు నాయక్, హనుమాన్ దేవాలయం చైర్మెన్ సత్యనారాయణ, జిల్లా ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు నాగరాజు, యూత్ అధ్యక్షులు మోర రామ్మూర్తి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నపేట దొంగ మల్లన్నకు నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి





జగిత్యాల, డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మల్లికార్జున స్వామి కి నిలువెత్తు బంగారం సమర్పించారు. గొల్లపల్లి మండలం మల్లన్న పేటలోని దొంగ మల్లన్న ఆలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు జీవన్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు , ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిలువెత్తు బంగారం సమర్పించి, భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం తదితరులను శాలువాలతో సన్మానించారు.

# ఉస్తాద్ తో బుట్టబొమ్మ రొమాన్స్ లేనట్లేనా?




పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్న చిత్రం టైటిల్ మారింది. భవదీయుడు భగత్ సింగ్ కాస్త ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ గా మారిన విషయం తెల్సిందే. టైటిల్ మార్చడంతో పాటు మొత్తం కథ కూడా మారిందనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా హీరోయిన్ కూడా మారిందట. భవదీయుడు భగత్ సింగ్ సినిమాను ప్రకటించిన సమయంలో దర్శకుడు హరీష్ శంకర్ పలు సందర్భాల్లో మాట్లాడుతూ పూజా హెగ్డే ఈ సినిమాలో హీరోయిన్ గా నటించబోతున్నట్లుగా పేర్కొన్నాడు. తాను మరోసారి పూజా తో వర్క్ చేయబోతున్నట్లుగా చెప్పడం తో అంతా కూడా పవన్ మరియు పూజా రొమాన్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ మరియు హరీష్ శంకర్ కాంబో సినిమా యొక్క హీరోయిన్ పూజా హెగ్డే కాదని మైత్రి మూవీ మేకర్స్ నుండి వార్తలు వస్తున్నాయి. ఇటీవల పూజా కార్యక్రమాలు నిర్వహించిన సమయంలో పూజా హెగ్డే కనిపించలేదు.. సరే ఆమె బిజీగా ఉంది అనుకుందా.. చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా విడుదల చేసిన ప్రెస్ నోట్ లో కూడా హీరోయిన్ పేరు చేర్చలేదు. పూజా హెగ్డే పేరును కనీసం ట్విట్టర్ ఇతర సోషల్ మీడియా వేదికలపై మైత్రి మూవీ మేకర్స్ వారు కానీ హరీష్ శంకర్ కానీ జత చేయలేదు. ఆమెను ట్యాగ్ చేసి ఉంటే కచ్చితంగా ఈ సినిమాలో ఆమె నటిస్తుందనే అభిప్రాయం ఉండేది. కానీ పవన్ కళ్యాణ్ సినిమా ఉస్తాద్ భగత్ సింగ్ లో ఆమె లేదు కనుక ఆమె ప్రస్తావన లేదు అంటూ మీడియా సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది.

## పవన్ పక్కన మంచు లక్ష్మి.. థ్రిల్ అయ్యానంటుంది..!




పవన్ కళ్యాణ్ కేవలం హీరో మాత్రమే అయితే యాంటీ ఫ్యాన్స్ మాత్రమే టార్గెట్ చేసే వారు. కానీ పవన్ జనసేన పార్టీ స్థాపించి ఎలక్షన్స్ కి సన్నద్ధం అవుతున్న కారణంగా అతన్ని ఎవరు ఎక్కడ నుంచి టార్గెట్ చేస్తున్నారో అర్థం అవ్వడం లేదు. పార్టీల పరంగా సిద్ధాంతాలు.. ఆచరణలు వేరు. సినిమాల పరంగా కమిట్ మెంట్ లు వేరు. కానీ సోషల్ మీడియాలో అవి రెండు కలిపి పవన్ పై ట్రోల్స్ చేయడం కామన్ అయ్యింది. ఈ క్రమంలో లేటెస్ట్ గా పవన్ షేర్ చేసిన మార్షల్ ఆర్ట్స్ ఫోటోని ఇప్పుడు ట్రోల్ చేస్తున్నారు యాంటీ ఫ్యాన్స్. ఆ ఫోటోకి మంచు లక్ష్మి ఫోటో యాడ్ చేసి సినిమాలే రీమేక్ లు అనుకున్నాం ఇలా స్టిల్స్ కూడా కాపీ చేస్తున్నావా అని కామెంట్ పెడుతున్నారు. దీనిపై మంచు లక్ష్మి కూడా స్పందించింది. మంచో చెడో కానీ తన ఫోటో పవన్ కళ్యాణ్ గారి పక్కన చూసి థ్రిల్ అయ్యానని కామెంట్ పెట్టింది. అయితే తన ఫోటో పెట్టిన వారికి సపోర్ట్ గా కూడా మంచు లక్ష్మి కామెంట్ పెట్టలేదు. అయితే ఆ ట్రోల్స్ కి పవర్ స్టార్ ఫ్యాన్స్ ధీటుగా సమాధానం చెబుతున్నారు. పవన్ స్టిల్ మీద కూడా ఇలా కాపీ మరక అంటించడం మాత్రం ఫ్యాన్స్ ని ఆగ్రహానికి గురయ్యేలా చేస్తుంది. పవన్ జనసేన ఎన్నికల్లో గెలిచి వీరందరికి సమాధానం చెప్పాలని జనసైనికులు కోరుతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమాల విషయానికి వస్తే క్రిష్ డైరెక్షన్ లో వస్తున్న హరి హర వీరమల్లు పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఈ సినిమా కాకుండా హరీష్ శంకర్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సుజిత్ డైరెక్షన్ లో ఒక సినిమా లైన్ లో పెట్టాడు. ఈ సినిమాలన్ని కూడా వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేసి 2023 సెకండ్ హాఫ్ నుంచి ఫుల్ టైం పాలిటిక్స్ లో బిజీ అవనున్నారు పవన్ కళ్యాణ్. పార్టీ ప్రచారానికి ప్రత్యేక రథం కూడా ఏర్పాటు చేసుకున్న పవన్ కళ్యాణ్ త్వరలోనే ఏపీ మొత్తం తిరగాలని షెడ్యూల్ ఫిక్స్ చేసుకున్నారు.

# రవితేజ తన మొత్తం కెరీర్ లో ఇలా ఇదే ప్రథమం



మాస్ మహారాజా రవితేజ హీరోగా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రూపొందిన ధమాకా సినిమా డిసెంబర్ చివరి వారంలో క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యింది. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమా పై రవితేజ గతంలో ఎప్పుడూ లేనంత నమ్మకంతో ఉన్నాడని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. రవితేజ కెరీర్ ఆరంభం నుండి కూడా ప్రమోషన్ విషయంలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడు. తన సినిమాల ప్రమోషన్ విషయాలను పెద్దగా పట్టించుకోని రవితేజ ఈసారి మాత్రం రెండు వారాల ముందు నుండే ధమాకా సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీ బిజీగా ఉన్నాడు. పూర్తిగా రెండు వారాలను సినిమా ప్రమోషన్ కోసం కేటాయించాలని నిర్ణయించుకున్నాడట. కెరీర్ లో ఎప్పుడు కూడా ఒక సినిమా కోసం రవితేజ ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నది లేదు. పైగా ఈ సారి ధమాకా సినిమా విడుదల సందర్భంగా ఫ్యాన్స్ తో ఫోటో సెషన్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ చూసినా కూడా ధమాకా చర్చ జరిగే విధంగా రవితేజ సాధ్యం అయినంత ఎక్కువ పబ్లిసిటీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. టీవీ కార్యక్రమాలు.. ప్రత్యేక షో లు మరియు ఇంటర్వ్యూలు ఇలా ప్రతి ఒక్కటి కూడా ధమాకా సినిమా స్థాయిని పెంచే విధంగా రవితేజ ప్లాన్ చేశాడట. ఈ సినిమా లో రవితేజ ద్విపాత్రాభినయం చేశాడట. సినిమా పై ఉన్న నమ్మకంతోనే ఆయన ప్రమోషన్స్ విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నాడు అంటున్నారు. ఇదే శ్రద్ధ తన అన్ని సినిమాలకు కూడా చూపించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో సినిమాల యొక్క మేకింగ్ కంటే కూడా ఎక్కువ ప్రాముఖ్యత ను సినిమా ప్రమోషనల్ ఈవెంట్స్ మరియు ఇతర ప్రమోషనల్ విషయాలు చూపిస్తున్నాయి. అందుకే ధమాకా సినిమా సక్సెస్ అవుతుందనే అంతా ఆశిస్తున్నారు.

# కూతురి మొదటి ఫొటోతో స్టార్ కపుల్స్




తమిళ చిత్ర పరిశ్రమలో టాలెంటెడ్ యాక్టర్ గా మంచి గుర్తింపును అందుకున్న ఆర్య కేవలం కథానాయకుడిగా గానే కాకుండా కొన్ని మంచి సపోర్టింగ్ రోల్స్ తో కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు. తెలుగులో అతను మొదట అల్లు అర్జున్ వరుడు సినిమాలో విలన్ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇక తర్వాత అనుష్క సైజ్ జీరో సినిమాలో కూడా ఒక స్పెషల్ పాత్రలో కనిపించాడు. అయితే ఆర్య యువ హీరోయిన్ సాయేషాను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరిద్దరికీ వయసులో 17 ఏళ్లు వ్యత్యాసం ఉన్నప్పటికీ కూడా ఒకరినొకరు అర్థం చేసుకుని ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పట్లో సోషల్ మీడియాలో వీరి ప్రేమ గురించి అనేక రకాల కథనాలు కూడా వెలువడ్డాయి. అయితే ఏడాది క్రితం వీరు ఒక పాపకు కూడా జన్మనిచ్చారు. ఇక ఆ పాప ఫోటోలు మాత్రం మొన్నటివరకు సోషల్ మీడియాలో విడుదల చేయలేదు. ఇక మొత్తానికి ఇటీవల మొదటి పుట్టినరోజు రోజు సందర్భంగా సాయే షా వారి పాపను సోషల్ మీడియాలో ఫ్యాన్ ఫాలోవర్స్ కు పరిచయం చేశారు. పాప పేరు అరియానా అంటూ మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ అని క్యాప్షన్ కూడా ఇవ్వడం జరిగింది. సాయేషా ఎప్పుడూ కూడా తన భర్తతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ ఉంటుంది. ఇక మొదటిసారి ఆమె తన కూతురికి సంబంధించిన ఫోటో పోస్ట్ చేసి సర్ప్రైజ్ ఇచ్చింది. అరియానా కూడా చాలా క్యూట్ గా ఉంది అని ఈ చిన్న ఫ్యామిలీ చాలా అందంగా ఉంది అంటూ ఫ్యాన్ ఫాలోవర్స్ పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక ఆర్య అయితే ప్రస్తుతం తమిళంలోనే రెండు సినిమాలు చేస్తున్నాడు. ఇక సాయేషా పాపకు జన్మనిచ్చిన తర్వాత సినిమాలకు దూరమయింది. ప్రస్తుతం అయితే ఆమె తన ఫ్యామిలీ లైఫ్ తోనే ఎంజాయ్ చేస్తోంది. భవిష్యత్తులో సినిమాలు చేస్తుందా లేదా అనే విషయంలో మాత్రం ఇంతవరకు ఎలాంటి క్లారిటీ అయితే ఇవ్వలేదు.

# విజయ్ దేవరకొండను మరికొన్ని రోజుల సమయం అడిగిన సమంత!?



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా శివ నిర్వాన దర్శకత్వంలో రూపొందుతున్న ఖుషి సినిమా ఇప్పటి వరకు షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకోవాల్సి ఉంది. కానీ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న సమంత అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొంటోంది. మయో సైటిస్ అనే దీర్ఘకాలిక వ్యాధితో సమంత బాధ పడుతున్న విషయం తెల్సిందే. సమంత కొరియా కు ట్రీట్మెంట్ కోసం వెళ్లిందనే వార్తలు వచ్చాయి. అక్కడ నుండి వచ్చిన తర్వాత షూటింగ్స్ లో జాయిన్ అవ్వబోతుందని అంతా భావిస్తున్నారు. కానీ విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం సమంత ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉందట. వైద్యుల పర్యవేక్షణలో ట్రీట్మెంట్ తీసుకుంటూ విశ్రాంతి తీసుకుంటుందట. గత నెలలో డిసెంబర్ రెండవ లేదా మూడవ వారంలో ఖుషి సినిమా షూటింగ్ కు హాజరు అవుతాను అంటూ చిత్ర యూనిట్ సభ్యులకు సమంత చెప్పిందట. కానీ ఇప్పటికి కూడా ఆమె ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మరి కొన్నాళ్ల పాటు విశ్రాంతి తీసుకోవాలని సమంతకు వైద్యులు సూచించారట. వైద్యుల సలహా మేరకు మరో నెల రోజుల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఖుషి చిత్ర నిర్మాతలకు ఇతర యూనిట్ సభ్యులకు సమాచారం ఇచ్చిందట. ముందుగా చెప్పినట్లు తాను ఈ నెలలో షూటింగ్ కు హాజరు కాలేక పోతున్నాను. వచ్చే నెలలో షూటింగ్ కు హాజరు అవుతాను అన్నట్లుగా విజయ్ దేవరకొండ ఖుషి చిత్ర యూనిట్ సభ్యులకు తెలియజేసిందట. ఖుషి చిత్ర యూనిట్ సభ్యుల వద్ద సమయం అడిగిన సమంత ఇతర సినిమాల్లో కూడా నటించడం లేదట. ఏ ఒక్క సినిమా వర్క్ లో కూడా ఆమె భాగం అవ్వడం లేదు. ఆ మధ్య యశోద సినిమా ప్రమోషన్ కోసం రెండు రోజుల సమయం కేటాయించిన సమంత ఆ తర్వాత మళ్లీ మీడియా ముందుకు రాలేదు.. కెమెరా ముందుకు కూడా వెళ్లలేదు.

# కాంతార గురించి కమల్ రియాక్షన్ ఇదే..!



ఒకప్పుడు అద్భుతమైన సినిమాలు చేసిన కన్నడ పరిశ్రమ కొన్నాళ్ల పాటు కేవలం రీమేక్ సినిమాలకే అంకితమైంది. కన్నడ ఒరిజినల్ స్టోరీస్ ఒకప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కన్నడలో వచ్చిన శరపంజర నాగరహావు గజ్జె పూజ లాంటి సినిమాలు అక్కడ ప్రేక్షకులను మెప్పించడమే కాదు ఇండియన్ సినీ మేకర్స్ ని ఆశ్చర్యపరిచాయి. అందుకే ఆ సినిమాలు వేరే భాషల్లో రీమేక్ అయ్యాయి. 70 80 ల్లో కన్నడ పరిశ్రమ నుంచి చాలా గొప్ప సినిమాలు వచ్చాయి. అయితే కొన్నాళ్లు పరిశ్రమ రీమేక్ సినిమాలే చేయగా మళ్లీ ఇప్పుడు కన్నడ పరిశ్రమ పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. కె.జి.ఎఫ్ 1 2 సినిమాలతో కన్నడ పరిశ్రమ సత్తా చాటగా లేటెస్ట్ గా వచ్చిన కాంతర మూవీ సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. కాంతార సినిమా గురించి సెలబ్రిటీస్ ఇప్పటికే ఆ సినిమా పై ప్రశంసలు అందించారు. ఈ లిస్ట్ లో లోకనాయకుడు కమల్ హాసన్ కూడా చేరారు. కమల్ హాసన్ కన్నడ పరిశ్రమ నుంచి ఇలాంటి కొత్త సినిమాలు రావడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంతార ఉద్దేశించి కమల్ కన్నడ పరిశ్రమకు మళ్లీ పాత రోజులు వచ్చాయని ఒకప్పుడు ఆ పరిశ్రమ నుంచి వంశవృక్ష కాడు వంటి సినిమాలు వచ్చాయి.. మళ్లీ ఆ తరహా సినిమాలు రావడం సంతోషమని అన్నారు. కమల్ కామెంట్స్ కి కాంతర హీరో డైరెక్టర్ రిషబ్ శెట్టి ఖుషి అయ్యాడు. కమల్ హాసన్ కి తన కృతజ్ఞతలం తెలిపాడు రిషబ్ శెట్టి. కమల్ చెప్పిన సినిమాలే కాదు ఒకప్పుడు కన్నడ పరిశ్రమ లో అద్భుతమైన సినిమాలు వచ్చాయి. శరపంజర సినిమా తెలుగులో కృష్ణవేణిగా రీమేక్ చేశారు. నాగరహావు ని కోడెనాగుగా రీమేక్ చేశారు. కన్నడ పరిశ్రమ మళ్లీ కొత్త కథలతో వెండితెర మీద అద్భుతాలు సృష్టిస్తుంది. యువ దర్శకులు కొత్త ఆలోచనలతో పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తున్నారు. కన్నడ పరిశ్రమ నుంచి పాన్ ఇండియా సినిమాలు వచ్చే రేంజ్ కి పరిశ్రమని తీసుకెళ్తున్నారు. అంతకుముందు వచ్చిన కె.జి.ఎఫ్ రెండు పార్ట్ లతో పాటుగా కాంతార సినిమాకు ఈ సక్సెస్ లో స్థానం ఉందని చెప్పొచ్చు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989